ఆంధ్ర సచిత్ర వారపత్రిక




సులభంగా జీర్ణమయే బియ్యపు సీరియల్ మీ పాప ఆహారానికి తెస్తుంది కొత్తదనం



మీ పాపకి 4 నెలలు వస్తే, అతని ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టండి. అతనికి మొట్టమొదటగా ఉపయోగించతగిన ఘన పదార్థం నెస్టమ్ బేబీ సీరియల్. రైస్.


జీర్ణం చేసుకోవడం సులభం బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది.

పలురకాలు
పాలతో నెస్టమ్‌ని యివ్వడం ప్రారంభించండి. పాప పెరుగుతూ వుంటే, ఆహారంలో నెస్టమ్‌ని ఉడకబెట్టిన పండ్లు, పండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు. పప్పులతో పలురకాలుగా ప్రవేశ పెట్టండి.



నెస్టమ్®
బేబీ సీరియల్ రైస్

తయారుచేయడం సులభం!



ముందుగ మరిగిన వెచ్చని పాలు పోయండి.	నెస్టమ్ చేర్చండి కలపండి.	తినిపించుటకు తయారు

NESTLÉ

SAA/FSL/N/1554/TEL

2 5064

ఇప్పుడు



ఆదా చేసుకోండి...

కొత్త బూస్ట్ ఎకానమీ రీఫిల్ ప్యాక్‌తో

కొత్త బూస్ట్ ఎకానమీ రీఫిల్ ప్యాక్‌తో మీరిప్పుడు రు. 1/- ఆదా చేసుకోవచ్చు. రీఫిల్ ప్యాక్‌లో బూస్ట్ సహజ సిద్ధమైన తాజాతనంతో మీకు లభిస్తుంది

బూస్ట్—రుచికరమైన మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింక్—మీ పిల్లలను ఎల్లవేళలా ఉత్సాహంగా, ఎల్లప్పుడూ ఆరోగ్యవంతంగా రోజంతా, ప్రతిరోజూ చురుగ్గా ఉంచుతుంది.

బూస్ట్

చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 4–7–'80
రవుద్రినామ సం. నిజ జ్యేష్ఠ బ. సప్తమి
సంపుటము 73 : సంచిక 45
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

పచ్చని ఆకుల మధ్య లతలా విరబూసిన అందంతో ముద్దులొలుకుతూ; కాంతులు చిందుతూన్న నయనాలతో అమాయకంగా యువ హృదయాలపై మదనబాణాలు రువ్వుతున్న రాజ్యలక్ష్మి ముఖచిత్రం 13—6—80 సంచికకే వింత వన్నెతెచ్చింది.

పంతంగి రవీంద్ర శ్రీనివాస్ [ఖమ్మం]

• • • •

జయశ్రీ టి ముఖచిత్రంతో వెలువడిన 11—4—80 నాటి ఆంధ్రపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. రేపటిభయం, మలుపు కథలు చదవడానికి ఎంతో ఇంట్రెస్ట్‌గా ఉండి మాచేత మళ్లీమళ్లీ చదివింప చేశాయి.

కందిగట్ల ప్రభాకర్, రాధ, అరుణ [జనగామ]

• • •

నటి సీమ ముఖచిత్రంతో వెలువడిన 23.5.80 ఆంధ్రపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉన్నది. ఈ వారం కథలలో వల చాలా బాగున్నది. 'కాంచన గంగ'' సీరియల్ ఆసక్తికరంగా ఉంది. 'అనుభూతి — అనుబంధం' సీరియల్ ప్రారంభంలోనే ఆకర్షించింది. శ్రావణ్‌గారి 'లోకంపోకడ' ఆంధ్రపత్రికకే హైలైట్.

బి. వెంకటరావ్ [కొవ్వూరు]

ఉత్తరాలు

ఉత్కంఠ పోతుందా ?

మన పత్రికలో ప్రతి సీరియల్ కథలో ముఖ్య సంఘటనలు ఆధారంగా తీసుకొని చిత్రకారుని ద్వారా చిత్రాలు వేయిస్తున్నారు. పాఠకులందరూ ముందు ముందు ఏమవుతుందోనన్న ఉత్కంఠతో చదువుతారు. క్లయిమేక్స్ సంఘటనలు చిత్రాల ద్వారా చూపడం వలన చదవబోయేది ముందుగానే తెలిసిపోతోంది. ఉదాహరణకి 30.5.80 పత్రికలో ప్రచురించిన వాడిపోయిన కూర, ఇప్పుడే పూర్తయిన 'స్వయంవరం', 'కాంచన గంగ' సీరియల్స్.

విజయశ్రీనివాస్, భాసురేఖ [బృందావనం]

కవితలు

నటి రాజ్యలక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన 13—6—80 నాటి మా అభిమాన ఆంధ్రపత్రిక సంచికలో ప్రచురించిన కవితలు చాలాబాగున్నాయి.

కె. బి. హేమలత, కె. జి. స్వరూపరాణి, ప్రఫుల్లచంద్ర, మన్మధ పట్నాయక్, జి. వెంకటయ్య, బి. చెన్నయ్య [కుప్పం]

రంగులబొమ్మ

సినిమా విశేషాలులోని కలర్‌ఫోటో చాలా ఆకర్షణీయంగా ఉంది. వారం వారం ఇలాంటి ఆకర్షణీయమైన చిత్రాలనే అందించండి. "ఉత్తరాలు" పేజీలు పెంచండి.

స్వాట్రాన్, మునిసుందరంగార్ల కవితలు యు.యు. ఉరకుంది (ఎమ్మిగనూరు)

(58 వ పేజీ చూడండి)

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

కొత్త డైరెక్టరేట్:


విద్యార్థులకు యువకులకు ప్రయోజనకరంగా ఉండడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతిక వ్యవహారాల కోసం కొత్తగా ఒక డైరెక్టరేట్ ఏర్పాటు చేయనున్నది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థి మండలి మాస పత్రిక "విద్యార్థివాణి" ఆవిష్కరణ సందర్భంలో మండలి అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి ఈ వార్తను తెలియజేశారు. జూన్ ఒకటవ తేదీ 'విద్యార్థి వాణి'ని గవర్నర్ కె. సి. అబ్రహాం ఆవిష్కరిస్తూ విద్యార్థుల సాంఘిక సాంస్కృతిక, బౌద్ధిక, భావనాభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. యువకులు తాము ఇతరులకు పావులుగా వినియోగపడే అవకాశం కలిగించకూడదని హితవుచెప్పారు. యువకులు తమ శక్తి యుక్తులను విద్యాబుద్ధి, సంస్కృతి, సంఘ రంగాలలో అత్యుచ్ఛస్థితిని సంపాదించడానికి వినియోగించాలని గవర్నర్ హితవు చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఎడల తమ విధులను విస్మరించరాదని, అలానే సంఘానికి మానవజాతికి నిర్వర్తించవలసిన విధులను చిత్తశుద్ధితో, భక్తితో నెరవేర్చాలని సూచించారు. విద్యార్థి మండలి సలహా సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం. వి. రాజగోపాల్ తమ ప్రధాన ప్రసంగంలో నానాటికీ దిగజారి పోతున్న విద్యావిధానంలో మార్పులు తేవడానికి విద్యార్థి మండలి వంటి సంస్థలు అవసరమన్నారు. ప్రారంభంలో మండలి అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి స్వాగతం చెబుతూ, సాంస్కృతిక కార్యకలాపాలకోసం ఒక ప్రత్యేకంగా డైరెక్టరేటు నెలకొల్పనున్నట్లు దానికి 50 లక్షల రూపాయలు బడ్జెటులో కేటాయించనున్నట్లు విద్యా మంత్రి తమ మండలికి తెలియజేశారని అన్నారు. తమ మండలిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. మాస పత్రిక ప్రచురణ కర్త్రి శ్రీమతి సీతాపద్మరాజ ధన్యవాదాలతో ఆవిష్కరణసభ సమాప్తమయింది.

అస్సాంను కాపాడండి:

రేపు భారతదేశాన్ని కాపాడడానికి నేడు అస్సాంను కాపాడండి అని అస్సాం ప్రతినిధివర్గ నాయకుడు, గౌహతి విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్, జర్నలిజం ప్రొఫెసర్ డాక్టర్ దేవ్ ప్రసాద్ బారువా మే 28న ప్రెస్ క్లబ్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో కోరారు. అస్సాంలో ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమానికి భారత ప్రజలు తోడ్పడాలని, ఈ ఉద్యమం అక్రమంగా ప్రవేశించిన విదేశీయులకు ప్రతికూలంగా జరుగుతున్న ఉద్యమమేనని, రాష్ట్రంలోని ఇతర రాష్ట్ర ప్రజలకు ప్రతికూలంగా జరుగుతున్నది కాదని ఆయన స్పష్టపరచారు. అస్సాం జనాభా ఇప్పటి లెక్కల ప్రకారం దాదాపు కోటి 80 లక్షలు. దానిలో దాదాపు 50 లక్షల మంది అక్రమంగా అస్సాంలో ప్రవేశించిన విదేశీయులున్నారు. కొన్ని కొన్ని నియోజకవర్గాలలో 70, 80 వేల వరకు విదేశీ వోటర్లున్నారు. ఇక ఇరవై ఏళ్లలో అస్సాంలో విదేశీయులు పూర్తిగా నిండిపోయి, బంగ్లాదేశ్‌లో చేరిపోయే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్‌వారి భాష బెంగాలీ అయినంత మాత్రాన వారు బెంగాలీలు [భారతీయులు] కారు కదా! అస్సామీయులకు ఇతర రాష్ట్రాల భారతీయులపై ఎలాటి కోపమూ లేదు. అస్సాములో బెంగాలీలు, బీహారీలు, ఉత్తరప్రదేశ్ వారు, తమిళులు, తెలుగువారు, మహారాష్ట్రులు ఉన్నారు. అస్సాంకు బెంగాలీలపై కోపం ఉంటే, ఇంతవరకు దాదాపు 60 పాఠ్య గ్రంథాలు ప్రచురించింది. కనుక ఈ ఉద్యమం అస్సాంలో స్థిరపడిన స్వదేశీయులకు వ్యతిరేకం కాదు. స్వార్థపరులు కొందరు ఉద్యమానికి వక్ర భాష్యాలు చెబుతున్నారు— అని డాక్టర్ బారువా తెలిపారు. కాంగ్రెసు ఈ ఉద్యమాన్ని చీలదీయడానికి మైనారిటీ విద్యార్థి సంఘం సృష్టించి దౌర్జన్య చర్యలు జరుపుతున్నదని ఆయన విచారం ప్రకటించారు. 1951వ సంవత్సరం ప్రాతిపదికగా వోటర్ల జాబితాను సవరించి విదేశీయులను ఏరి, తిప్పి పంపివేయాలని, లేకపోతే పది సంవత్సరాల లోనే అస్సాం బంగ్లాదేశ్‌పరమవుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతినిధివర్గంలో డాక్టర్ బారువా కాక ముగ్గురు శ్రీ గులాం మూర్తుజా అహమ్మద్ [అఖిల అస్సాం గణ సంగ్రామ పరిషత్ కార్యవర్గ సభ్యుడు] డాక్టర్ హృదయనాద్ గోస్వామి [గౌహతి మెడికల్ కాలేజి జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు] శ్రీ నారాయణశర్మ [గౌహతి మెడికల్ కాలేజీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి] ఉన్నారు.

ఉపశ్రుతి:

"ఈ సంసారం ఈదలేకపోతున్నాను. స్త్రీగా మారితే సంపాదన బాధ్యత తొలగి ఎవరి పంచనో పడి ఉండవచ్చుననుకుంటున్నాను. మీ సలహా ఏమిటి?" అనడిగారు ఓ పెద్దమనిషి నన్ను. "అదెంత ఘోరం! మిమ్మల్ని ఇంటి పనులూ చేయమంటారు, ఆఫీసులోను పాటుపడి సంపాదించమంటారు. మీరు వచ్చి వూరుకుంటారు. ఇప్పుడు ఉద్యోగినులయిన ఇల్లాండ్ర సంగతి చూస్తున్నారుగా!" అన్నాను. "ఆఫీసు పనిచేయను, ఏం చేస్తారట?" అని మరొక ప్రశ్న వేశారు. "అదంతా జాంతానై సాబ్! ఇప్పటి మగవారికి కట్నంతో కాంత కావాలి. ఆమె పట్టభద్రురాలై నౌకరీ చేయాలి. ఇంట్లో చాకిరీ చేయాలి. ఆలోచించుకోండి" అన్నాను.



తెల్లదనానికి మొదటిది
ప్రకాశానికి మొదటిది



నీలం 501
డిటర్జెంట్ బార్

"మెచ్చు
ఉతికే శక్తి!
మెచ్చు పొదుపు"



"ముద్ద రాదు, ఎక్కువ
రోజులు వస్తుంది.
పుష్కలమైన నురుగు!"

మరొక 501 విజేత

టాటావారి తయారీ

సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

దినవారాలన్నీ అయిపోయాక బంధువులంతా వెళ్ళిపోయారు. విమలమ్మ అన్న విశ్వనాథం మాత్రం కుటుంబాన్ని పంపించేసి, ఉండిపోయాడు. విశ్వనాథమే వంట చేసేవాడు. విమలమ్మ కదిలేదికాదు. అన్న బలవంతంచేస్తే లేచివెళ్ళి నీళ్ళు పోసుకునేది. మరీమరీ వత్తిడి చేస్తే నాలుగు మెతుకులు నోట్లో వేసుకునేది. ఎప్పుడూ అలా గోడను చేరబడి శూన్యంలోకి చూస్తుండేది. అన్న వచ్చి పడుకోమని గట్టిగా చెప్తే, అక్కడే అలా నేలమీద ఒరిగి నిద్రపోయేది. ఆమె కన్నీరు ఏనాడో ఇంకిపోయింది. పిల్లలు ప్రక్కన కూర్చుని యేడుస్తుంటే ఓదార్చడం కూడా మర్చిపోయింది. విశ్వనాథం చాల భయపడిపోయాడు. కొంపదీసి పిచ్చిదై పోదు కదా!

ఈ రీతిగ ఓ నెల్లాళ్ళు గడిచాయి. ఒకనాడు విశ్వనాథం చెల్లెలు దగ్గర కూర్చుని ఓదార్చాడు.

"చూడమ్మా చెల్లీ! విధి వక్రించింది. దేముడిలాంటి నీ భర్త పోయాడు. ముప్ఫై అయిదేళ్ళకే నీకు వైధవ్యం ప్రాప్తించింది. అంతకన్నా ఘోరం మరొకటి లేదు. నీ పిల్లలా పసివాళ్ళు. నీ బ్రతుకంతా దుఃఖమయమైంది. నేను కాదనను, గాని ఒక్కటే ఆలోచించు. నే నెప్పుడూ నీ దగ్గరుండలేను. నాకు కుటుంబముంది. పోనీ నిన్ను, పిల్లల్ని నాతో మా యింటికి తీసుకు వెళ్దామంటే, నీకు తెలుసుగా! నా భార్యకు మాట విరుపు జాస్తి. నీ ఈ దుఃఖంలో మరో ఇబ్బంది కల్గించడం నాకు ఇష్టం కాదు. నన్నేమి చెయ్యమన్నావు చెప్పమ్మా? అందుకే నువ్వు నీ దుఃఖాన్ని దిగమింగుకుని, మనస్సును రాయి చేసుకుని, ఈ జీవిత పోరాటాన్ని సాగించాలి. నీ పిల్లలకు నీవే దిక్కు. గోపాలం పోయిననాటినుండి నువ్వు శూన్యంలోకి చూడడం తప్ప ఒక్క మాట కూడా పలుకలేదు. నువ్వే యిలాగుండి పోతుంటే పిల్లల గతేం కామ్మ– చెప్పమ్మా? వాళ్ళకు యిలాగా తండ్రిలేడు, మరి వాళ్ళను తల్లిలేని వాళ్ళను చెయ్యకమ్మా. నువ్వు నీ శక్తినంతా కూడదీసుకోవాలి. పోయిన వాళ్ళతో మనమూ పోలేము కదా. నీ పిల్లలను నువ్వు రక్షించుకోవాలి. ఏమంటావు చెల్లీ?"

విమలమ్మ మెల్లగా కండ్లెత్తి అన్న ముఖంలోకి చూచింది. ఒక్కసారిగ ఆపాద మస్తకం వణికిపోయింది. పెట్టు విరిగిపోయి నట్లు కూలిపోయి, అన్న పదుమును రెండు చేతులతో చుట్టేసి, అన్న ఒడిలో తలపెట్టి "అన్నయ్యా! నా దేవి పూజలన్నీ ఏ గంగలో కలిసాయి? నేను ఏ పాపం చేసానని విధి నా భర్తను నా నుండి తీసుకొని పోయింది? చెప్పన్నయ్యా?" అని హృదయ విదారకంగా వెక్కి వెక్కి యేడవ నారంభించింది. విశ్వనాథంకు దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహించింది. చెల్లెలు తల నిమరడం తప్ప మరేమీ పలుకలేక పోయాడు. ఇన్నాళ్ళు విమల అంతరంగంలో గడ్డకట్టిన దుఃఖం కరిగి ప్రవాహమై పారింది. ఓ గంట తరువాత విమలమ్మ తేరుకుంది. లేచి కూర్చుంది.

"చూడమ్మా! నాకు తెల్సు ఇక నీ జీవితమే దుఃఖపూరితం. కాని పిల్లల్ని చూసుకునైనా నువ్వు బ్రతకాలి. నువ్వు ధైర్యం తెచ్చుకోవాలి. వాళ్ళను బ్రతికించాలి"

అప్పుడు విమలమ్మ తనవైపు దుఃఖిస్తున్న పిల్లల్ని చూసింది. ఈ నెలా పదిహేను రోజులలో వాళ్ళిద్దరు పోల్చుకోలేనంత హీనంగా మారిపోయారు. బెంగతో శరీరం కృశించి, యేడ్చి యేడ్చి నయనాలు కాంతి విహీనమై, దిక్కుమాలిన వాళ్ళలా ఉన్నారు. విమలమ్మ వాళ్ళను చూసి ఆశ్చర్యపోయింది. ఒక్కసారి చలించిపోయింది. ఇద్దర్ని దగ్గరకు తీసుకుని గుండెకు హత్తుకుంది. వాళ్ళ కండ్లను తుడిచి, తన కండ్లు ఒత్తుకుంది.

"అన్నయ్యా! నన్నేమి చెయ్యమన్నావో చెప్పు?"

"మరేం లేదమ్మా! పిల్లలకు చదువు చెప్పించి, వాళ్ళను ప్రయోజకుల్ని చెయ్యాలి. బావ ఆఫీసు నుండి వచ్చిన డబ్బు, ఇన్సూరెన్సు వాళ్ళిచ్చిన డబ్బు మొత్తం పదిహేను వేలు వచ్చాయి. అందులో రెండు వేలు దినవారాలకని, బంధువర్గాల భోజన సదుపాయాలకని, ఈ నెల్లాళ్ళ యింటి ఖర్చుకీ అయ్యాయి. మిగతా పదమూడు వేలు నీ పేర స్టేట్ బ్యాంకులో వేసాను. అదుగో బ్యాంకు పాసుబుక్కు. ఈ యింటితో, ఈ డబ్బుతో నువ్వు, పిల్లలు జీవితాన్ని గడపాలి. నేను డబ్బు సహాయం చేయలేని అన్నగాన్ను. కాని, నా అవసరం నీకెప్పుడువస్తే అప్పుడు నువ్వు ఉత్తరం వ్రాస్తే వస్తాను. నా దక్షత నీకెప్పుడూ ఉంటుంది. నీరక్తాన్ని పంచుకు పుట్టిన అన్నయ్యను నేను. నీ శ్రేయస్సు నాది కూడాను."

"అలాగే అన్నయ్యా! నువ్వు పదిహేను రోజులకోసారి వచ్చి చూసి పోతుండు. నాకు ధైర్యంగా వుంటుంది."

"అలాగేనమ్మా! మరోలా అనుకోకపోతే రేపు నేను వెళ్తానమ్మా! మా [illegible]గారు ఇప్పటికే నామీద విసుక్కుంటుంటారు."

"సరే అన్నయ్యా!"

ఆ మరునాడు విమలమ్మ పొద్దుటే

జరిగిన కథ 3 విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో చీఫ్ అకౌంటెంటుగా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసుకుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో 'లేచిపోతూ' ఉత్తరం వ్రాసిపెట్టి పోతుంది. ఓ యాక్సిడెంట్లో గోపాలం మరణిస్తాడు. వెనక తను వ్రాసిచ్చిన నోటును అపహరిస్తాడు రాఘవరావు.

లేచి కాలకృత్యాలు తీర్చుకుని, స్నానం చేసి, కాఫీ పెట్టి అన్నకు, పిల్లలకు ఇచ్చింది. ఆ నాడు పూజ చేయలేదు గోపాలం చని పోయిన రోజు నుండీ విమలమ్మ పూజ గది లోకి ప్రవేశించలేదు పూజ గదికి గొళ్ళెం పెట్టింది. తను బ్రతికినన్నాళ్ళూ మరా గది లోకి పోలేదు, పూజ చెయ్యలేదు. భోజన మయ్యాక విశ్వనాధం బస్సులో తన ఊరికి పోయాడు.

9

జీవితం గాలిపటం లాంటిది. త్రాడు సరిగా ఉన్నంతసేపు గాలిపటం ఎలా ఎగుర వేస్తే అలా ఎగురుతుంది. త్రాడు తెగి పోగానే ఆధారం లేక, గాలి ఎటు వీస్తే అటు గాలిపటం పోతుంది. గమ్యం లేని జీవిత మౌతుంది. ఎక్కడెక్కడికి పోతుందో నిర్ణయించలేరు. మార్గంలో కొమ్మలు తగిలి, తీగలు తగిలి చిరుగుల బ్రతుకౌతుంది. జీవిత మెందుకలా మార్పు చెందుతుందో ఏ లాజిక్కుకు సరిపోనప్పుడే మానవుడు కర్మ సిద్ధాంతం మీద ఆధారపడతాడు.

విమలమ్మ మామూలు మనిషవడానికి రెండు సంవత్సరాలు పట్టింది. పిల్లలు తెలివైన వాళ్ళు, బాగా చదువుకుంటు న్నారు. మంచికి చెడ్డకి ఏదైనా అవసర ముంటుందని, ఆ ఇంటిలోని సగభాగాన్ని సంవత్సరం తరువాత విశ్వనాధమే ఆ ఊరు హైస్కూల్లో పనిచేస్తున్న ఓ మాష్టారికి ఏభై రూపాయలకు అద్దెకిచ్చాడు. ఆ మాష్టరు, భార్య, అయిదేళ్ళ కొడుకు, మాష్టరు తల్లి ఆ వాటాలో ఉండేవారు. చాల మంచివాళ్ళు. ఆ మాష్టరు తల్లి విమలమ్మకు చేదోడు వాదోడుగా ఉండేది.


విశ్వనాధం కనీసం నెలకోసారైనా వచ్చి విమలమ్మ మంచిచెడ్డలు కనుక్కొని వెళ్ళే వాడు. తన చెల్లెలు మామూలు మనిషై వ్యవహారాలన్నీ తనే చూసుకోడం మొదలె ట్టాక అవసరం కల్గినప్పుడే రావడం చేస్తుండేవాడు. విశ్వనాధం పెద్దవా డయ్యాడు. ఎక్కువగా శ్రమ, ప్రయాణాలు చేయలేక పోయేవాడు.

తండ్రి చనిపోయిన సంవత్సరం మామూలు మార్కులతో భాస్కర్ స్కూలు ఫైనల్ పాసయ్యాడు. కోమలి ఆరవతరగతి పాసయింది. ఆ మరుసటి యేడు భాస్కర్ పి. యు. సి. సెకండ్ క్లాసులో పాస య్యాడు. కోమలి మంచిమార్కులతో ఏడు పాసయ్యింది.

రెండేళ్ళు గడిచేయి గాని రామవరావు అప్పుగా తీసుకున్న అయిదువేలు తిరిగి ఇవ్వ లేదు; కనీసం ఇస్తానన్న వడ్డీ కూడ పంప లేదు. అప్పటికి ఆ డబ్బు సంగతి విమ లమ్మకు జ్ఞాపకానికొచ్చింది. విశ్వనాధాన్ని పిలిపించి ఈ సంగతి చెప్పింది. రామవరావు ఉత్తరాలతో తేల్చే వ్యక్తి కాదని, ఆ మరు నాడు ఆదివారం కావటం వల్ల తనే స్వయంగా వెళ్ళి మాట్లాడుతానని చెప్పి విశ్వనాధం యలమంచిలికి ప్రయాణ మయ్యాడు.

విశ్వనాధం యలమంచిలిలో రామవరావు ఇంటికి వెళ్ళేసరికి, అతడింకా మందుల దుకాణం నుంచి రాలేదు. కాంతమ్మ ఆద రంగా విశ్వనాధాన్ని పలుకరించి, విమలమ్మ యోగక్షేమాలని అడిగింది. విశ్వనాధం తను వచ్చినపని చెప్పాడు.

"చూడమ్మా! మన గోపాలం చనిపోయి రెండు సంవత్సరాలు గడిచింది. విమలమ్మకు యిప్పుడు డబ్బు అవసరం కలిగింది. మీ వారు ఐదువేల రూపాయలు అప్పుగా తీసు



తున్నారుట గోపాలం దగ్గర ఆ డబ్బు యిస్తే బాగుంటుందని అడగడానికి వచ్చాను."

"అదేంత మాటండి. మా కష్టాల్లో వాళ్ళు ఆదుకున్నప్పుడు, వాళ్ళ అవసరాల్ని గమనించాలి గదా! తప్పక మావారిచేస్తారు"

రాఘవరావు చేసిన చిల్లరమల్లర అప్పుల్ని, తీర్చేసి, గోపాలమిచ్చిన అయిదు వేలకు తనో మూడు వేలు చేర్చి ఓ చిన్న మందుల దుకాణం పెట్టాడు. అదృష్టవంతుల్ని లక్ష్మి వరిస్తుంది. రాఘవరావు ఆ దేవి అనుగ్రహం పొందాడు. వ్యాపారం బాగా సాగుతూంది మెల్లమెల్లగా ఆ దుకాణాన్ని అభివృద్ధి చేశాడు

ఒంటిగంటకు భోజనానికి రాఘవరావు ఇంటికి వచ్చాడు విశ్వనాథాన్ని చూసి కాస్త విస్తుపోయాడు. భోజనాలయ్యాక విశ్వనాథం తన రాకకు కారణం వివరించాడు. రాఘవరావు ఆశ్చర్యాన్ని అభినయించి-

"అదేమిటి విశ్వనాథంగారు, అలా అంటున్నారు! మీ చెల్లెమ్మకు అసలు విషయం తెలీనట్టున్న మాట? మా బావ గోపాలం రెండు సంవత్సరాల ఎనిమిది నెలల క్రితం అయిదువేల రూపాయలు నా భార్య సమక్షంలో ఇచ్చిన మాట నిజమే! నేను కాదనను అతను వొద్దన్నా నేను ప్రామిసరీ నోటు వ్రాసిచ్చాను కూడా. ఆరు నెలల తరువాత నాకు ఓ వర కుదిరి, ఇవ్వవలసిన డబ్బు రాదనుకొన్నది అతడికి వ్యాపారం కల్పించి, అతడు హఠాత్తుగా తెచ్చిస్తే, నేను ఆ డబ్బును అలాగే తీసుకువెళ్ళి గోపాలం బావకు తిరిగిచ్చేశాను. ఆరు నెలల వడ్డీ మాటయినా భై రూపాయలు నేనిస్తే, బావ పుచ్చుకోలేదు అసలు మాత్రం తీసుకుని ముందరే సీలు బీరువాలో పెట్టుకుని బీరువాలోంచి తీసి నా ప్రామిసరి నోటు నాకు తిరిగిచ్చేశాడు. నేనా నోటును అక్కడే చింపి పారేశాను. అప్పుడు విమలమ్మ శ్రీకాకుళంలో వెంకటేశ్వర దేవాలయమునకు పిల్లల్ని తీసుకుని వెళ్ళింది అందుకే ఆ విషయం ఆమెకు తెలియక పోవచ్చు తర్వాత నేను ఊరులో మందుల డీలరు దగ్గర నా పని చూసుకుని ఆ మరునాడు ఇక్కడకు వచ్చేశాను. గోపాలం బావకు నేను అప్పు తీర్చేసినట్లు చెప్పక పోవడం ఆశ్చర్యకరంగా ఉందే!"

జీవితగమ్యం

"విమలమ్మకు ఈ విషయం తెలీదు. నీ భార్య కాంతంకూ ఈ విషయం తెలియదు ఆశ్చర్యం కాదూ?"

"కాంతం వెర్రి మాలది. దానికి నా వ్యాపారంగాని, నా వ్యవహారాలుగాని ఏమీ తెలియవు."

చేసేదేమి లేక విశ్వనాథం తిరిగి వచ్చి విమలకు జరిగినదంతా చెప్పాడు. విమలమ్మ చకితురాలైంది.

"అన్నయ్యా! రాఘవరావు గారు అప్పు తీర్చడం నిజమే. ఏదో ఒక్కడ ఓ మందుల డీలరుతో పనుందని చెప్పాడే గాని, మా వారు నాకు కూడా నాతో వారికి డబ్బు తిరిగివ్వడానికి వచ్చినట్టు చెప్పలేదు. మీ బావగారు ఆ సంగతేమి నాతో చెప్పలేదే! ఆయన ఏం జరిగినా నాతో చెప్పేవారు. ఒకవేళ మీ బావగారు రాఘవరావు దగ్గర డబ్బు పుచ్చుకున్నారే అనుకో, ఎక్కడ దాచినట్లు?"

దేశాలమధ్య నూనె గొట్టాలు

1976 లో ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ సోవియట్ యూనియన్‌లో 40 వేల కిలో మీటర్ల పొడవున గ్యాసు, నూనె సరఫరా గొట్టపు మార్గం నిర్మించబడింది. ఈ మార్గం ద్వారా సైబీరియా, మధ్యాసియా గ్యాసు, నూనె వనరులు మధ్యయూరప్, సోవియట్ రిపబ్లిక్కులను సరఫరా అవుతాయి.

సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ సోషలిస్టు రాజ్యాలు నిర్మించిన సోయజ్ గొట్టపు మార్గం దక్షిణ యూరల్స్ నుండి పశ్చిమంగా సోవియట్ సరిహద్దు వరకూ వ్యాపించి వుంది. ఈ గ్యాసు సరఫరా మార్గం ద్వారా సోవియట్ యూనియన్ ఈ సంవత్సరం బల్గేరియా, హంగేరీ జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్ రుమేనియా, జెకోస్లోవాకియా దేశాలకు గ్యాసు సరఫరా రెట్టింపు పెంచుతుంది.

విశ్వనాథం, విమలమ్మ ఇంట్లో వున్న బీరువా, ట్రంకు పెట్టెలు అన్నీ జాగ్రత్తగా వెతికారు. ఎక్కడా డబ్బులేదు. గోపాలం బ్యాంకు పాస్‌బుక్కు చూశారు అందులో అయిదువేలు తీసినట్టేగాని, వేసినట్టు లేదు ఇందులో ఏదో మోసం జరిగిందని ఇద్దరూ అనుకున్నారు.

"రాఘవరావు వంకరమనిషి! అటువంటి వాడికి బావ డబ్బివ్వడమే చాలా పొరబాటు. బావ లేడుకదా అని డబ్బు తిరిగిచ్చేసినట్టు అబద్ధం ఆడుతున్నాడు. అన్నట్లు రాఘవరావు వ్రాసిచ్చిన ప్రామిసరీ నోటుందేమో చూద్దాం"


మరల ఇద్దరూ టేబిలు మీదున్న పుస్తకాలు, డ్రాయరు బీరువా అన్నీ వెతికేరు గాని ఆ కాగితం దొరకలేదు.

"విమలమ్మా! మరి వెతికి ప్రయోజనం లేదు. నా ఊహ ఏమిటంటే, రాఘవరావు ఆనాడు పనిమీద ఈ ఊరు వచ్చినప్పుడో, లేక దినవారాలకు వచ్చినప్పుడో బావ పుస్తకాలన్నీ తిరగవేసి అందులో ఆ నోటు కనిపిస్తే చక్కగా తీసుకునిపోయుంటాడు. గోపాలం బహుశ ఆ నోటును బీరువాలో పెట్టడం మరచిపోయుంటాడు. ఇప్పుడు మనం కోర్టుకు వెళ్ళినా నెగ్గలేం, సరైన సాక్ష్యంలేక."

"ఎందుకన్నయ్యా, కోర్టులు తగాదాలు. దేముడిలాంటి భర్తే పోయినప్పుడు, ఈ అయిదువేలుండిమాత్రం నన్ను రక్షిస్తాయా ఏం? అతనితో బాటు ఆ డబ్బు పోయిందనుకొంటా. ఆ పాప పుణ్యాలు రాఘవరావే అనుభవించనీయ్"

అప్పటికి ఆ సంగతి విశ్వనాథం వదిలేసాడు, కాని శ్రీకాకుళం తనింటికి చేరాక రాఘవరావుకు ఘాటైన ఉత్తరం వ్రాసాడు. రాఘవరావిచ్చిన సమాధానంకు తను గాని, విమలమ్మగాని మోసపోలేదనీ, రాఘవరావు అయిదువేలు తిరిగి ఇవ్వలేదనీ, దొంగతనంగా తను వ్రాసిన ప్రామిసరి నోటును కాజేసాడనీ, ఏమాత్రం మానవత్వం తనలో వున్నా దిక్కులేని వారైన విమలమ్మకు పిల్లలకు న్యాయసమ్మతంగా ఆ డబ్బును తిరిగిచ్చేసి వారికి సహాయం చెయ్యమని వ్రాసాడు ఆ ఉత్తరానికి రాఘవరావు జవాబు రాలేదు.

ఆ తరువాత రాఘవరావు సొర



అనారోగ్యము అభాగ్యము

మీకు విశాలమైన ఛాతి, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండ్ జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగునని మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే.... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.

కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్. పెద్ద సీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరంలేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.)

వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **18/-**)

సెల్‌బాయిల్ మరియు సెల్కో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే

వెల : రు. **24-00** (ఉభయులకు)

స్కిన్ టిక్స్ : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా మంచును.

వెల : రు. **20-00**

క్రింది చోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎమ్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4—4-293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్ క్లాక్ టవర్ ఎదుట, విష్ణుమెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : పి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మినీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్టుల లింగప్రసాదరావ్ మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎవి ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్ సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు. అవనిగడ్డ : కాసుమంచి అప్పలరాజు, మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్ సూర్య నివాస్ — 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికిందరాబాద్ : జ్యోతిమెడికల్ హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. పరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జామ్మా మసీదు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ సుగుణ ఆయుర్వేద ఆలయం. రేపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, వోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సుమిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తరిగొండ మెడికల్స్, 247–బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్ కాలని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో-ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్, రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : వరేణ్యదుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ వంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్, జంగారెడ్డిగూడెం : బేడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాస్టియన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మెయిన్ బజార్. పామిడి : ఎస్. పి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మునిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అప్పి మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అధికృత విక్రయుందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలనగర్, హైదరాబాదు—37, ఫోన్ : 269490.

పైపేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన టోన ప్రోడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కెంబిడ్జి రోడ్డు, అలుసూరు బెంగుళూరు 560 008.

కూడ విమలమ్మింటికి పోలేదు. రాస్తే నన్ను కొంతంని ఉత్తరం వ్రాయనివ్వలేదు. రమాకాంత గోపాలం కుటుంబంతో సంబంధ బాంధవ్యాలు తెంపుకున్నట్లే ప్రవర్తించాడు. అతడి ప్రవర్తనకు విమలమ్మ ఆశ్చర్యపోయింది. కాని, ఆమె మనస్సులో ఏదో చిరు ఆశ మిణుకు మిణుకు మంటూంది.

రఘువరరావు పెద్దకొడుకు శేఖర్ కోమలి కన్నా ఆరేండ్లు పెద్దవాడు ఇంజనీరింగు చదువుతున్నాడు. తెలివైనవాడు, బుద్ధిమంతుడు, చక్కనివాడు. ఆ మేనరికం తన కూతురు కోమలికి ఎలాగైనా చేసుకోవాలని విమలమ్మ కోరిక!

10

గోపాలం చనిపోయి నాలుగు సంవత్సరాలు గడిచాయి. కాలమే విధి వేసిన గాయాల్ని మాన్పుతుంది. మరే వైద్యానికీ అంతటి మహత్తర శక్తి లేదు. గోపాలం కొడుకు భాస్కర్ పందొమ్మిదేళ్ళ వాడయ్యాడు. బి. ఎస్. సి. ఆఖరి యేడు చదువుతున్నాడు. కోమలి పద్నాలుగు సంవత్సరాల పిల్లయింది. తొమ్మిదవ తరగతి చదువుతూంది. విమలమ్మ ఇంట్లోని భాగంలో అద్దెకుంటున్న మాస్టారు రెండున్నర సంవత్సరాలుండి, బదిలీవచ్చి కుటుంబాన్ని తీసుకొని వేరే ఊరుకు పోయాడు.

ఆరుమాసాల క్రితం ఓ ఆఫీసులో హెడ్ గుమస్తాగా పని చేస్తున్నతను, ఆ భాగాన్ని అరవై రూపాయల అద్దెకు తీసుకొని కుటుంబంతో దిగాడు. అతడి పేరు ధనంజయరావు. వయస్సు నలభై అయిదు ఉండొచ్చు, చూపుకు బాగానే ఉంటాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు. పెద్దదాని పేరు హేమలత. పదిహేడేళ్ళ వయస్సుది. స్కూలు ఫైనల్ రెండుసార్లు పోయింది. మరికట్టలేదు. రెండో పిల్ల భానుమతి, పన్నెండుయేళ్ళది. ఏడవతరగతి చదువుతూంది. హేమలత చిన్నదైనా ఒళ్ళు, బుద్ధులు ఇరవైయేళ్ళ పైబడ్డ యువతివి. కొంత చంచల స్వభావురాలు. ఛాయ తక్కువైనా మిసమిసలాడే అందమైన అమ్మాయి! ఆ తల్లిది అదో గొడవ. ఆవిడ అందమైంది కాదు. పైగా చాల మట్టుకు పాతకాలపు పద్ధతులు కలది. ఎప్పుడూ ఏవో పూజలను, పునస్కారాలను,

నోములను, వ్రతాలను ఆవిడ జీవిత లక్ష్యంగా పెట్టుకుంది. ధనంజయరావుకు పేకాటంటే బహు ప్రీతి. ఇంటి వ్యవహారాలు అంతగా పట్టించుకోడు.

విమలమ్మకు తన కొడుకుతో హేమలత అంత చనువుగా ఉండడమిష్టం లేకపోయేది. హేమలత అరిందలా మాట్లాడేది. విమలమ్మను అత్తయ్యా అని, భాస్కర్‌ని బావా అని జంకూ లేకుండా పిలిచేది. ఊరు పోతున్నప్పుడల్లా వీధి గుమ్మం వద్దే ఉండేది, వీధి పోయే జనాన్ని చూస్తూ. ఇంటి పెత్తనమంతా హేమలతే చేసేది. ధనంజయరావు భోజనంచేసి పొద్దున్న తొమ్మిదిన్నరకు ఇల్లు వదులుతాడు; రాత్రి మళ్ళీ పది గంటలకు ఇల్లు చేరతాడు. తల్లి రెండు పూటలా వంట చేయడం, సాయంత్రాలు ఏ కోవెలలోనో కూర్చుని ఏ భగవంతుని లీలలో వినడం చేస్తుండేది. ఇంట్లో ఉన్నంతసేపూ ఏ భాగవతమో చదువుతూండేది. ఆవిడ పేరు పార్వతమ్మ.

ఒకనాడు పార్వతమ్మగారి వత్తిడివల్ల విమలమ్మ కోవెల్లో ఏదో పురాణ కాలక్షేపముంటే పెద్దగా ఆసక్తి లేకపోయినా వెళ్ళింది ఆవిడతో. కోమలి వీధి చివరనున్న తన స్నేహితురాలింటికి వెళ్ళింది పనుండి. విమలమ్మ కోవెలకు వెళ్ళాక భాస్కర్ కాలేజీ నుండి వచ్చాడు. ఆ అదును కోసమే చూస్తున్న హేమలత ఎదురు వెళ్ళింది.

"మా అమ్మ లేదా?"

"మీ అమ్మలేదు, మా అమ్మా లేదు— ఇద్దరూ పుణ్యం కోసం దేవాలయంకు వెళ్ళారు."

"మరి మా చెల్లెలు కోమలి?"

"ఆవిడగారు పది నిముషాల క్రితం ఎవరో స్నేహితురాలితో వచ్చింది. పుస్తకాలు గదిలో గిరాటేసి మళ్ళీ బయటకు పోయింది. ఇంతకీ ఎందుకన్ని అంత పరిశోధన? కాఫీకేనా? ఇస్తాలే బావా."

భాస్కర్ బట్టలు మార్చుకుని, ముఖం కడుక్కుని, గదిలోకి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. హేమలత ఫ్లాస్కులోని కాఫీ కప్పులో పోసి విలాసంగా అందించింది. కాఫీ త్రాగేసిన తరువాత, వేళ్ళు తగిలేటట్టు కప్పును అందుకుంది. భాస్కర్ విభ్రా

చిత్ర చూస్తున్నాడు. మెల్లగ కుర్చీ చేతి మీద కూర్చుంది భాస్కర్ ఇబ్బందిపడి కాస్త జరిగి కూర్చున్నాడు. విజయ చిత్రలో ఒకచోట శోభన్‌బాబు, మంజులను గట్టిగా కౌగిలించుకున్న బొమ్మ ఉంది.

"ఏం బావా! వాళ్ళిద్దరూ చాల ముచ్చటైన జంట కదూ?" అని కుర్చీలోనే కాస్త వంగి తన వక్షాన్ని భాస్కర్ భుజానికి తగిలేటట్లు చేసింది. చేతో భాస్కర్ జుత్తును రాయడం మొదలెట్టింది. భాస్కర్ శరీరంలో విద్యుత్తు ప్రవహించింది.

"ఆ కుర్చీలో కూర్చోగూడదు - ఇబ్బందిగా ఈ కుర్చీలో ఎందుకు?"

"ఇదేంటి సిగ్గా నాకా? ఏం బావా! ఇరవైయేళ్ళొచ్చినా ఆడపిల్లలా బెదిరిపోతా వెందుకు? విషేం కొరుక్కు తినేయనులే" అని భుజాన్ని మరింత మెత్తగా ఒత్తింది. భాస్కర్ ఒళ్ళు గగుర్పొడిచింది. ఆ కుర్చీ లోంచి లేచిపోయాడు. హేమలత భాస్కర్ వదిలేసిన కుర్చీలో కూర్చుంది. అదోలా భాస్కర్‌ని చూసింది. చాలరోజులైతే భాస్కర్‌ని చూపులతో, చేష్టలతో కవ్విస్తూనే ఉంది. కాని, ఆ రాయి అంతగా కదలడంలేదు. తొలిదెబ్బకే సిగ్గుపడి పోయేవాడు భాస్కర్.

హేమలత విజయచిత్రలోని పేజీలు తిరగేస్తూ కూర్చుంది. పైట జారింది గాని సర్దుకోలేదు. చూడనట్టే ఊరుకుంది. ఆ తెల్లని రవికె ఉబ్బి గుండ్రంగా, నున్నగా చిత్రంగ ఉంది. హేమలత దీక్షగా జ్యోతిలక్ష్మి ఫొటోల్ని చూస్తోంది. భాస్కర్ హేమలత వంపుల్ని చూస్తున్నాడు.

"బావా! ఈ బొమ్మ బాగుంది కదూ?"

భాస్కర్ కుర్చీ వెనుకగ నించుని విజయచిత్ర చూసాడు. ఏదో ఆకర్షణకు లోనై మెల్లగా హేమలత భుజాల మీద చెయ్యి వేసాడు. జ్యోతిలక్ష్మి తొడలు, హేమలత వక్షం తనలో ఏదో కాంక్షను రేకెత్తిస్తుంటే ఒకచేతో హేమలత బుగ్గల్ని తాకాడు. తలెత్తి చిరునవ్వుతో భాస్కర్ కళ్ళలోకి హేమలత కవ్విస్తూ చూసింది. ఆ సమయాన భాస్కర్ ఏమి చేసేవాడోగాని, హాలులో విమలమ్మ, పార్వతమ్మ గొంతుకలు వినిపించాయి. గతుక్కుమని భాస్కర్ దూరంగా పోయి కుర్చీలో కూర్చున్నాడు. హేమలత విజయచిత్రను టేబిలుమీద పడేసి పైట సర్దుకొని, గదిలో నుండి పారి పోతుండగా విమలమ్మ గదిలో నుండి తొందరగా హేమలత రావడం చూసింది.

"ఒరే భాస్కర్! ఆ అమ్మాయి నీ గదిలో ఏం చేస్తోందిరా?"

"ఏం లేదమ్మా! విజయచిత్రను అడిగి దానికొచ్చింది."

"చూడు భాస్కర్! ఆ అమ్మాయి నీతో చనువుగా ఉండడం నా కిష్టంలేదు. ఆ అమ్మాయి వెకిలి చేష్టలు నాకు నచ్చ లేదు. చిన్నపిల్లయినా, సరైన శిక్షణలో పెరిగినట్టు లేదు. మనింటికి వచ్చి ఆరు నెలలు కాలేదుగాని నేను అత్తయ్యనయి పోయాను, నువ్వు బావవై పోయావు; నువ్వా పిల్లతో చనువుగా మాట్లాడకూ— తెల్సిందా?"


"అలాగేనమ్మా!"

విమల తృప్తిగా నిట్టూర్చి వంటగదిలోకి వెళింది.

ధనంజయరావు దృష్టి విలాగో విమలమ్మ మీద పడింది. ఒకసారి పెరట్లోకి వెళ్తున్న ప్పుడు, బాత్‌రూం లోంచి వస్తున్న విమలమ్మ ఎదురైంది. విమలమ్మకు అప్పటికి ముప్ఫయి తొమ్మిదేళ్ళు. మనిషి స్వతహాగా అందంగా ఉంది. భర్తపోయి సుమారుగా అయిదు సంవత్సరాలు కావస్తోంది. అప్పుడే స్నానంచేసి వస్తున్నదేమో కడిగిన ముత్యంలా ఉంది. ధనంజయరావు ఆమె నిస్సాళ్ళు సరిగా చూడలేదు. విమలమ్మ సాధారణంగా ఎదురుపడేది కాదు. ధనంజయరావు కాస్త రసికుడు. భార్య పుణ్యం సంపాదిస్తుంటే తను పురుషార్థం కోసం చూసేవాడు. భార్యతో లేని శృంగారాన్ని వేరేచోట వెతికే వాడు. అందుకే ఏంతో రాత్రి గడుస్తేగాని ఇంటికి చేరేవాడు కాదు.

ధనంజయరావు గురించి ఏవేవో పుకార్లుండేవి. అతడి ఆఫీసులోనే పని చేస్తున్న ముప్ఫైనిమిదేళ్ళొచ్చి కుమారిగ నేఉండిన రమణి ఇంటో చాలకాలంగడిపే వాడని, ఫామిలీ ప్లానింగులో నర్సుగా పని చేస్తున్న, భర్త చిన్నాడు దగ్గరుండని శ్రీమతి తార ఇంటికి అప్పుడప్పుడు వెళ్ళి ఆమె బాగోగులు కనుక్కొంటూ, రమణి దగ్గర పుచ్చుకున్న డబ్బులో కొంత భాగాన్ని తారకు ఆర్థిక సహాయం చేస్తుంటాడనీను. ధనంజయరావు గురించే అతడి కూతురు హేమలతకు కాస్త అభిప్రాయం.

విమలమ్మను చూసి, ఆమె నిగారింపునూ అందాన్ని మనస్సులో మెచ్చుకుంటూ అలా శిలాకర్ణంగనిల్చుండిపోయాడు. విమలమ్మ అతడి ప్రవర్తనకి ఆశ్చర్యపోయింది. కన్నెత్తి తీక్షణంగా చూసింది. చిరునవ్వు చిందించి ధనంజయరావు పక్కకు తప్పుకుని సూటి వద్దకు పోయాడు. అది మొదలు అతను అవకాశం చిక్కించుకుని ఆమెకు ఎదురు పడుతుండేవాడు. అప్పు డప్పుడు ఆఫీసు నుండి అరుగంటలకే వచ్చేసి బట్టలు మార్చుకుని ముస్తాబై ఏదో నెపం మీద విమలమ్మను పలుకరించే వాడు. ఆ వేళప్పుడు పార్వతమ్మ ఏ కోవెలకో, మఠానికో వెళ్తుందని అతడికి తెల్సు.



జీవితగమ్యం

"విమలగారూ! మా ఆవిడ ఎక్కడికి వెళ్ళిందండీ?"

"నాకు తెలియదు. మీ పెద్దమ్మాయి నడగండి" అని గిరున తిరిగి హాలు నుండి తన గదిలోకి పోయేది.

మరోనాడు —

"విమలగారూ! వర్షం పడితే మా పెరటిళ్ళు కాస్త కురుస్తోందండి. పెంకు సర్దిస్తే సరిపోతుందనుకుంటా. మీరు అనుమతిస్తే నేను మేస్త్రీని పిలిపించి ఆ పని చేయిస్తా!"

"మా అబ్బాయి భాస్కర్ వస్తాడు, వాడిని అడగండి."

విమలమ్మ ముభావంగా మాట్లాడినప్పటికీ, తిరస్కారంగా చూసినప్పటికీ, ధనంజయరావు నిరుత్సాహపడలేదు. ధనంజయరావుకి తన రసికత్వంలో చాల నమ్మకముంది. 'ఈ అందమైన భర్తృవిహీనను లొంగదీసుకోలేనా! చూద్దాం' అనుకునేవాడు.

ఆవిడను బంధువర్గంలోని వారందరూ, పరిచితులు కూడ 'విమలమ్మ' అనే పిలుస్తారు. ఒక్క భర్త గోపాలం మట్టుకు 'విమలా' అని, ఒక్కొక్కప్పుడు ముద్దుగా 'విమలీ' అని పిలిచేవాడు. అందుకే ధనంజయరావు ఆమెను 'విమల గారూ' అని పిలుస్తే ఆమెకు బాధగా ఉండేది. ధనంజయరావు చూపులు ఆమెకు జుగుప్స కల్గించేవి. ఆ చూపులు ఆమెను వివస్త్రను చేసినట్లుండేవి. విమలమ్మకు అతడి ప్రవర్తన చాల రోతగా ఉండేది.

పార్వతమ్మ అన్న కూతురుకు గాజులు పెట్టిస్తున్నారంటే, ఆ వేడుకను చూడడానికి చిన్న కూతురును తీసుకుని విశాఖపట్నం వెళ్ళింది— వంట చెయ్యడానికి పెద్దమ్మాయిని ఉంచింది. రాత్రి సెకండ్ షో సినిమాకి భాస్కర్ ఎవరో స్నేహితులతో వెళ్ళాడు. రాత్రి పదిదాటింది. అందరూ నిద్ర పోతున్నారు. ఆ సమయానికి ధనంజయరావు వచ్చి తలుపు తట్టాడు. కూతురు హేమలత మొద్దు నిద్ర. కోమలి గాఢంగానే నిద్ర పోతూంది. విమలమ్మకు బాగా నిద్ర పట్టదు. చేసేదేమిలేక, ఒకవేళ భాస్కర్ తిరిగి వచ్చి తలుపు తడుతున్నాడేమోనని విమలమ్మ లేచి వెళ్ళి తలుపు తీసింది. ధనంజయరావును చూసి వెనుదిరిగి వచ్చేస్తూంది

"విమలగారూ! ఒక్క మాట వినండి" అని దగ్గరగా వచ్చాడు.

విమలమ్మ అగ్గి కోపంగా ధనంజయరావును చూసింది. అతడు సాయంత్రం ఓ చిన్న పార్టీకి వెళ్ళాడు. కాస్త మందు పుచ్చుకున్నాడు. ఆ దివ్య ఔషధం దేహమంతా ప్రాకి నరాల్ని కాస్త జివ్వుమనిపిస్తోంది. శరీరం కాస్త తేలిక్కైంది


"విమలగారూ! మీకు నా మీద కోపం యెందుకో నాకు తెలియదు మీకా భర్త లేడు; నాకు భార్య ఉన్నా లేనట్టే. అందుకే మనమిద్దరం సఖ్యంగా ఉంటే యెంతో బాగుంటుంది. ఏమంటారు?" అని విమలమ్మ భుజాల్ని పట్టుకున్నాడు. అంతే! విమలమ్మ కోపంతో ఒళ్ళువెల్లా వణికిపోతూ ధనంజయరావు చెంప పగిలేటట్లు చెయ్యి చాచి కొట్టింది.

ధనంజయరావు రసికత్వం దెబ్బతింది. ఉక్రోషం కల్గింది. పరుష స్పర్శ తగిలితే ఆవిడే లొంగిపోతుందన్న దురుద్దేశంతో ఆవిడను వదిలిపెట్టక గట్టిగ కౌగిలించుకున్నాడు. విమలమ్మ గట్టిగా ముందు హేమలతని, తరువాత కోమలిని కేకలేసి పిలిచింది. వాళ్ళ నిద్ర మేల్కొనలేదు. ధనంజయరావు ఆమెను మరింత దగ్గరగా తీసుకుంటున్నాడు. ఒక్కసారి ధైర్యాన్ని పుంజుకుని తన చేతులతో అతని మెడ పట్టుకుని ఆవేశంతో నొక్కింది. ఊపిరాడక భయపడిపోయి కౌగిలి వదిలేసాడు. వెంటనే ఒక్క తోపు తోసింది. ధనంజయరావు వెనక్కి పడిపోయాడు.

"రాక్షసుడా! వెధవా! నీకు బుద్ధిలేదూ? భర్త లేనంత మాత్రాన నేనంత దిగజారిపోయాననుకున్నావా? నీకు మూడు రోజులు వ్యవధి యిస్తున్నాను. ఆ లోగా ఇల్లు ఖాళీ చేసి వెళ్ళకపోయావా, డబ్బాడు కిరసనాయిలు నీమీదపోసి, నీకు నిప్పంటిస్తా! జాగ్రత్త! నీచుడా!" అని గబగబా తన గదిలోకిపోయి, గది తలుపు గడియవేసుకుని పడుకుని, కూతురు కోమలిని దగ్గరగా హత్తుకుని వెక్కి వెక్కి ఏడవడం మొదలెట్టింది. కాస్సేపటికి కోమలికి తెలివి వచ్చింది గాని, అప్పుడప్పుడూ తల్లి అలా నిద్రలో యేడవడం పరిపాటే గనుక అదే అనుకొంది.

ధనంజయరావు రెండు రోజుల తరువాత ఇల్లు ఖాళీచేసి కొత్తపేట వెళ్ళిపోయాడు.

[ఇంకా ఉంది]






FDS KSDC 3022A TEL.

పాపం! పసివాడు!

మాదిరెడ్డి సులోచన



ఆ రోజు స్నేహితులందరూ ఊరు నుండి తిరిగి వచ్చారు. సెలవులు యెలా గడిపారని ఒకరిని, ఒకరు ప్రశ్నించుకుంటుండగానే సాయంకాలం అయింది. అందరము ఇంటర్ సీనియర్ చదువుతున్నాము. అజిత్ నా వంక ఎగా దిగా చూశాడు.

"ఏమిట్రా అలా చూస్తున్నావ్?" అన్నాను.

"అబ్బ! చీర కడితే అచ్చు జయప్రదలా ఉంటావ్." అన్నాడు.

"ఏడ్చినట్టుంది. యెప్పుడూ జయప్రద ప్యాంటు వెయ్యనట్టు. ఒరేయ్ రాజా! ఏజెంట్ గోపీ సినిమాలో ప్యాంటు, షర్ట్ వేసుకున్న జయప్రద నీలాగే ఉందిరా. కాకపోతే పఫ్ స్లీవ్స్ అనుకుంటాను." అన్నాడు కాశ్యప. నా తల తిరిగి పోయింది. నేను సినిమాలు చూస్తాను. మంచి పాట అయితే గుర్తుంటాయి కాని, జయప్రద ప్యాంట్స్ జయసుధ జాకెట్లు గుర్తుండవ్! మా కాశ్యపను నిదురలో లేపి ఏ సినిమాలో జయప్రద ఏ డ్రస్సు వేసుకుందో, ఆమె నటించిన సినిమా లెన్ని, నటించబోయేవి యెన్నో రెండెక్కంలా చెప్పేస్తాడు.

వాడిని మొద్దా అన్నా, బుద్ధూ అన్నా ఊరుకోడు కాని జయప్రద యాక్షన్‌ను యెవరయినా విమర్శిస్తే కుస్తీకి తయారు.

"ఒరేయ్...ఒరేయ్ సన్యాసి! అంత పెద్ద కాంప్లిమెంటు ఇచ్చాము కదరా. అలా శిలం కొట్టిన రాయిలా నిలబడ్డావేం?" అన్నాడు అజిత్.

"మరి నన్నేం చేయమంటావురా?" అన్నాను. ఊర్లో నీడపట్టున ఉండి, గడ్డ పెరుగుతో తిని కాస్త ఒళ్లు చేసి, బుగ్గలు వచ్చిన మాట నిజమే. ఊరి మంగలికి నా తల అప్పగించటం ఇష్టంలేక జులపాలు పెంచాను. అంత మాత్రం చేత జయప్రద నయిపోయానా!

"ఒరే, ఒరే రాజా! ఉత్త రాజాని కాదు దిల్‌కా రాజాని. సెనోరిలో మంచి ఇంగ్లీష్ పిక్చరుందిరా" అన్నాడు కాశ్యప.

"ఏమిటి! కథ జయప్రద సినిమా వదిలి ఇంగ్లీషు సినిమా అంటున్నావ్?" అన్నాను ముఖం కడుగుతూ.

"అన్నీ చూచాంరా! కాదనకు, మనము ముగ్గురమే. మిగిలిన వాళ్లు అప్పుడే తిరిగి పోయారు" అన్నాడు అజిత్.

మా గదిలో కాస్త అడగ్గానే క్వారీలు, కోప తాపాలు లేకుండా డబ్బు పంపేది నా ఒక్కడికే.

"ఇళ్ళ కాడ నుండి వచ్చినా, మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు" అన్నాను నవ్వేస్తూ.

"మా నాన్న ప్రిన్సిపల్‌తో సహా లెక్క కట్టాడురా!" కాశ్యప దిక్కుముఖం వేశాడు.

"మా అన్న వెళ్ళాక పంపుతానోయ్ అని టికెట్టు కొనిచ్చాడు" అన్నాడు అజిత్, తన ఆర్థిక స్థితి యెలా ఉందో తెలుపుతూ.

"అలాగే బాబూ! అలాగే" అన్నాను.

మిగతా ఇద్దరూ హుషారుగా తయారయ్యారు. అమ్మ పుట్టిన రోజు నాడు కుట్టించిన డబుల్ నిట్ ప్యాంట్ వేసుకున్నాను. తెల్లగా పాల నురుగులా ఉంది. హ్యాండ్‌లూమ్‌లో కొన్న షర్ట్ వేసుకున్నాను. షర్ట్ కాస్త పొట్టిదయినా అందంగా ఉంది.

"అబ్బ! అచ్చు ఉమెన్స్ కాలేజి శాల్తీలా ఉన్నావ్" అన్నారు స్నేహితులు. అందరం బయలు దేరాము.

సెనోరికి వెళ్ళాలంటే మహా యజ్ఞం చేసినట్టు లెక్క. రెండు, మూడు బస్సులు మారాలి. మారి వెళ్ళినా వచ్చేటప్పుడు మహా అవస్థగా ఉంటుంది. అక్కడ బస్సులు, ఆటోలు దొరకవు.

యువకుల ఉత్సాహం ముందు విరామాలు, విఘ్నాలు అన్నీ దిగదుడుపే. కావలిస్తే నడిచి వచ్చేద్దాం అనుకుని బయలుదేరేం.

కబుర్లు చెప్పుకుంటూ సినిమా చూచాం. యాక్షన్, థ్రిల్లింగ్, ఫొటోగ్రఫీ తప్ప కథ అర్థం అయింది లేదు. అనుభూతి మిగిలింది లేదు. అందరూ అంటేకాని

వాళ్ళు చెబితే చులకన అయి పోతామను కుంటాను. నా అమ్మతో ఓ అవార్డు సినిమా కెళ్ళాను. నాకెన్నో ప్రశ్నలు ఎదురయ్యాయి.

"పనివాడు బలవంతంగా రేప్ చేస్తే అవార్డ్ ఏమిటి?" అన్నాను.

"నీకింకా ఏం తెలియదు రాజా! నోరు మూసుకో" అన్నది.

నోరు మూసుకునే వయసు కాదు.

"ఒక పని చేయాల్సిందమ్మా, పనివాడి కన్ను చెదరగొట్టి హీరోయిన్‌ను నాయికగా పెట్టాలి" అన్నాను.

"నీముఖం! హీరోయిన్, నాయిక రెండు ఒకటే ఊర్కో" అంది అమ్మ.

మరి కాసేపటికి మరో డౌట్ వచ్చింది.

"అమ్మా! ఆ కథానాయకదేం తప్పులేదు కదా. యెవడో బలవంతంగా పాడుచేస్తే ఆత్మహత్య చేసుకోవటం ఏమిటి? అంత అన్యోన్యంగా ఉన్న భర్త ఆమె కష్టాన్ని అర్థం చేసుకోలేడా?" అన్నాను అసహనంగా.

"అర్థం లేనిది సినిమా! అర్థం. పర్థం తెలియనిది అవార్డు సినిమా. ముందు నువ్వు నోరుమూసుకో" అన్నది కోపంగా.

"అది కాదమ్మా; సమాజంలో రేప్ ఒక్కటే సమస్య కాదు కదా..." అని ఇంకేమో అనబోయి, అమ్మ రౌద్రాకారం చూచి, మిగతా సినిమా చూచాను.

పెద్ద అన్నీ అర్థం అయినట్టు చూస్తేనే మావాళ్ళు హీరోలు! వాళ్ళ ముందు నేను జీరోను కావటం ఇష్టం లేక ఊరుకున్నాను.

"అబ్బా! హీరో బ్యూటిఫుల్‌గా యాక్ట్ చేసాడు.."

"హీరోయిన్ యెంత సెక్సీగా ఉందని..."

నేను నోరు మూసుకున్నాను. నాకు అర్థంగాని విషయం మాట్లాడటం అంత మంచిది కాదు.

ముగ్గురం వచ్చి బస్ స్టాండులో నిల్చున్నాము.

గుడిలో గంట వాయించినట్టు, ఫర్లాంగు దూరం నుండే రెండు గంటలు వాయించేస్తున్నాడు కండక్టర్. ఒక బస్సు రెండు బస్సులు వెళ్ళిపోయాయి. మా గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి.

రాత్రి పదిగంటలు దాటిపోయింది.

మాతో పాటు మరో పది మంది నిల్చున్నారు.

"ఇంతమందిని అకమడేట్ చెయ్యలేక డబుల్ బెల్ కొడుతున్నాడు. మనము కాస్త దూరంగా డిస్పర్స్ అయి నిలబడదాము." అన్నాడు అజిత్.

"అవును, ఇందాక ఆ కార్నర్‌లో ఆపాడు. అటు, ఇటు నిలబడితే బస్సు ఆపవచ్చు." అన్నాడు కాశ్యప.

ఒక ఇంట్లో మూడుమాటలు, కలవవు. ముగ్గురు వ్యక్తులు ఐక్యతగా ఉండరు కాని ఇలాంటి చోట్ల భాయి, భాయి అంటారు. నలుమూలలా నల్గురం నిలబడ్డాము.

ఈ సారి మా ఉపాయం ఫలించలేదు. ఎక్స్‌ప్రెస్ స్పీడ్‌తో తీసుకెళ్ళిపోయాడు బస్సుని. ఉస్సురంటూ ఇంకాస్త ముందుకు వచ్చి, చెట్టుని ఆనుకుని నిల్చున్నాను. నడిచినా ఈపాటికి హాస్టల్ చేరుకునేవారము. ఊళ్ళో తిన్న తిండి, కాళ్ళు పీక్కుపోతున్నాయి.

"డూ యు వాంట్ లిఫ్ట్!", ఓ బొంగురు గొంతు వినిపించింది. అదిరిపడి అటు, ఇటు చూచాను. అందమైన ఫియెట్ కారుంది.

కారు ఖాళీగానే ఉంది. నాకు ఏనుగు యెక్కినంత సంబరంగా ఉంది. ఆలస్యం చేస్తే అతను వెళ్ళిపోతాడేమోనని భయం. కల్గింది. గబాల్న ముందటి తలుపు తీసుకుని కూర్చున్నాను.

"వెనుక నా ఫ్రెండ్స్ ఉండిపోయారు." అన్నాను దిగులుగా.

"అమ్మాయిలా, అబ్బాయిలా?" అన్నాడు ముద్దుముద్దుగా.

"అబ్బాయిలే" అన్నాను. ఏదో వెగటు అనిపించింది.

"అబ్బాయిలయితే వాళ్ళే వస్తారు చిలుకా! డోంట్ వర్రీ." అని కార్ స్టార్ట్ చేశాడు. ఆపి దూకేద్దామన్నంత ఆవేశం కల్గింది.

చింత నిప్పుల్లా కణ కణమంటున్న అతని కళ్ళు చూచి ఆగిపోయాను. "డోర్ పడలేదు." దాదాపుగా నాపైన వాలి డోర్ వేశాడు. అప్పుడు గ్రహించాను, చిత్తుగా త్రాగి ఉన్నాడని. అలాంటి వాసన మా మద్రాసు తాతయ్యగారి దగ్గర వచ్చేది.

"నీ పేరు ?"

"రాజ..." అన్నాను, వెనక్కు చూస్తూ. అప్పటికే మా వాళ్ళు కనుమరుగు అయి పోయారు.

"రాజలక్ష్మి, రాజశ్రీయా?" భళ్ళున నవ్వాడు.


నేను భయంగా చూచాను. అతను చిన్నగా నవ్వి నా భుజాల చుట్టూ చేతులు పోనిచ్చాడు.

నేను దూరం జరుగబోయాను.

"అయ్యావ్ ఏపాటసీ, మనకు లైఫ్ ఓ గిఫ్ట్. దాన్ని ఎంజాయ్ చేయాలి. నీలాంటి లేత గువ్వలంటే భలే ఇష్టం."

ఒక్కసారి నాకు ఒళ్ళు జలదరించింది. మొన్న ఒకరోజు మా పూరి కర్ణంగారి అబ్బాయి చెప్పిన 'హూమో సెక్సువల్' కంటాక్ట్స్ గుర్తుకు వచ్చాయి. చాలా దేశాల్లో మగవారు అందమైన అబ్బాయిలను ఇష్టపడతారట.

"యెందు కంతగా బెదురుతావ్! మన



పాపం! పసివాడు!

విలువలు చాలా దరిద్రంగా ఉన్నాయి. ఆకలి వేస్తే అన్నం తినటం లేదా? సెక్స్ అలాంటిదే. నేచురల్ అర్జ్! సైంటిఫిక్ యాక్ట్" అతని చేతులు భుజం నుండి క్రిందికి ప్రాకుతున్నాయి.

మెల్లగా చేయి తీసివేశాను.

అతను పక్కన నవ్వాడు. బ్రాందీ, సిగరెట్టు కంపు మిళితమై కడుపులో తిప్పినట్టు అయింది.

"యెంత ఒత్తయిన జుట్టో. ఒదులుగా జడలు అల్లుకుని మల్లెలు పెట్టుకో... నా లాంటి రసికుడు గుమ్మెత్తి పోడూ?" నా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి నిమిరాడు.

నాకు కంపరంగా ఉంది. అసామాన్య మనస్తత్వం గలవారు, మగవారిని ఆడవారుగా, ఆడవారిని మగవారుగా సంబోధిస్తారట. అలా అలంకరించి తృప్తి పడతారట.

"నాతోపాటు కాశ్మీరుకు వస్తావా?" నా తొడ నలిపేసాడు.

"అబ్బా!" అని మూలిగాను, ఇదెక్కడి కర్మరా బాబూ అనుకుంటూ!

"నొప్పి పుట్టిందా!" తల దగ్గరగా లాక్కొని బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

నాకు కడుపులో తిప్పినట్టు అయింది.

"అదేమిటి పిల్లా! నీకు కొత్తా! రాయిలా కూర్చున్నావేం?" అన్నాడు నన్ను వాటేసుకుంటూ. కారు రోడ్డుమీద 'నాగిని నృత్యం' చేస్తోంది.

"మంచి పిట్ట దొరికిందిలే! నన్నే చిత్తు చేసింది" అంటూ అసభ్యంగా మాట్లాడుతున్నాడు.

అప్పుడు అతని అంతర్యం పూర్తిగా అర్థం అయింది. అతను నన్ను అమ్మాయి అనుకుంటున్నాడులా ఉంది. అందుకే పిల్లా, మల్లెపూలు అంటున్నాడు.

"నా స్నేహితులను తన్నాలి. ఏ క్షణంలో జయప్రద అంటూ పేరు పెట్టారోగాని, ఈ ముసలి నన్ను అమ్మాయిగా అనుకుంటున్నాడు. కర్మ! రేపు కాలేజీకి వెళ్ళగానే అనవసరంగా అధ్యాపకులు తిట్టని... కాదు... మొదటి నెల పరీక్షలో అన్ని ప్రిపేర్ గాని ప్రశ్నలేరాని. అంతకు బాధపడే ప్రబుద్ధులు కారు. ఆఁ... యింటినుండి నువ్వియార్డర్ ఆలస్యంగా రాని మూడో ఇంటి సుందరి ఈ వెధవల్ని చూసి మూతి తిప్పుకోని..." అని శాపనార్థాలు పెడుతున్నాను. నా శరీరం చుట్టూ ఇనుపచువ్వలా బిగుసుకు పోయిన చేతులు చూసి అరవబోయాను. కారు పరేడ్ గ్రౌండ్ దగ్గర నిర్మానుష్యమైన చోట ఆగిపోయింది. నాకు వణుకు పుట్టింది.

"నీకు ఫారిన్ నైలెక్స్ చీరలు, సెంటు. ఏం కావాలో చెప్పు..." అంటున్నాడు. బలమంతా కూడదీసుకుని విదిలించాను. కారు నడుస్తుంటే ఇద్దరం స్వర్గ ద్వారంలో పడేవారమే.

పుణ్యాత్ముడు కారు ఆపాడు.

"మీ నైలెక్స్ చీరలు, పుష్పాలు మీ అమ్మాయిలుంటే ఇచ్చుకోండి. నాకు అక్కలు, చెల్లెళ్ళు లేరు. మా అమ్మ కట్టుకోదు." అన్నాను కోపంగా.

అయ్యగారి నిషా కాస్త దిగినట్టుంది.

కళ్ళు నులుపుకుని నా వంక చూచాడు. కళ్ళు పెద్దవి చేసి చూచాడు. "నీ పేరు?" మరోసారి అడిగాడు.

"రాజశేఖర్! కాని, ఇంట్లో రాజా అంటారు. దయచేసి నన్ను బస్‌స్టాండ్‌లో వదిలివేయండి." అన్నాను, బతిమిలాడుతూ.

"ఉఁ..." అతను నన్ను చూస్తూ ఉండిపోయాడు. ఆ తరువాత తలుపు తీసాడు.

"అమ్మాయివేమో అర్ధరాత్రి ఒంటరిగా, రౌడీలు వెంట పడతారేమోనని లిఫ్ట్ ఇచ్చాను. దిగు, వేను వెనక్కు

(44వ పేజీ చూడండి)

నాడు - నేడు

అలనాడు
ఒక పరాశరుడు
మత్స్య గంధిని
యోజన గంధిగా మార్చాడట
నేడు
పలువురు పరాశరులు
ఒక యోజన గంధిని
మత్స్యగంధిగా మారుస్తున్నారట
ఎంత చిత్రం!

— ఎస్. రాజేశ్వరి.

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

సీరియల్

[illegible] అనుబంధం

జొంగుంట రామచంద్రమూర్తి

10 (గత సంచిక తరువాయి)

సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర బస్‌దిగిన భానుమూర్తి, ఆటో రిక్షా ఎక్కి బొలారం బయల్దేరాడు. ఆటో రిక్షాలో కూర్చున్న తరువాత జేబులోంచి ఓ కాగితం తీసి — దానిమీద ఉన్న అడ్రస్ మరోమారు చూసుకున్నాడు. దాని ప్రకారం చలపతి వాళ్ళిల్లు త్వరగానే తెలుసుకున్నాడు. ఆటో రిక్షాను పంపించేసి తలుపుతట్టాడు.

"ఎవరు కావాలి ?" తలుపు తీసిన అమ్మాయి అడిగింది

"నువ్ చలపతి చెల్లెలివి కదూ ?" లోపలకు వస్తూ అడిగాడు.

"ఔను !...కానీ మా అన్నయ్య లేడు !" ఆ అమ్మాయి ఇంకా అనబోయేటంతలో లోపలనుంచి —

"ఎవరమ్మా వచ్చింది ?" అంటున్న మరో స్త్రీ గొంతు వినిపించింది. బహుశా ఆవిడ చలపతి తల్లి కావచ్చుననుకున్నాడు.

"మీ అమ్మగారా ?"

"ఔను !"

"ఓసారి పిలుస్తావా ? మాట్లాడాలి !"

"మా అమ్మగారికి ఒంట్లో బాగాలేదు ! లేవలేరు ! మీరే లోపలకు రండి" భానుమూర్తిని లోపలకు తీసుకెళ్ళింది ఆ అమ్మాయి.

ఆవిడ వయస్సు ఏభై ఏళ్ళకు పైగానే వుంటుంది. చాలా రోజులుగా జబ్బుతో వున్న సూచనగా మనిషి మరీ నీరసంగా కనిపిస్తోంది.

"ఎవరు బాబూ ? ఏంకావాలి ?" భానుమూర్తిని చూసి ప్రశ్నించింది. ముందు గదిలో వున్న పడకకుర్చీ తెచ్చి — అక్కడ వాల్చింది ఆ అమ్మాయి.

"నా పేరు భానుమూర్తి ! మాదీవూరే ! ఈమధ్య మీ అబ్బాయి చలపతిని కలుసుకున్నాను!" కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

ఆమె కళ్ళు ఉత్సాహంతో మెరిశాయి.

"మా అబ్బాయి కనిపించాడా?" నమ్మలేని నిజాన్ని వింటున్నట్టుగా అడిగింది.

"ఔనండీ ! ఈమధ్య నేనో తప్పుడుపని చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకి వెళ్ళొచ్చాను. అక్కడ మీ అబ్బాయి కలిశాడు."

"ఎలా వున్నాడు బాబూ ? ఏమన్నా చెప్పాడా ?" ఆవిడ ఆత్రంగా అడిగింది.

"కులాసాగానే వున్నాడు. మిమ్మల్ని కలుసుకొమ్మని మరీ మరీ చెప్పాడు. నేనిక్కడకొచ్చి అప్పుడే నెల రోజులయిపోయింది. అప్పటినుంచీ ఇక్కడకు రావాలనే అనుకుంటున్నాను. కానీ ఎప్పటికప్పుడు ఏవో ఇబ్బందులు..."

"పోనీలే బాబూ ! ఆలస్యంగా వచ్చినా వల్లని వార్త తెచ్చావ్... వాడ్ని చూడాలని నాకు కొండంత కోరిగ్గా వుంది...కానీ ఏం చేయాలి ?... రెండు నెలలనుంచీ తెలియని రోగమేదో నన్నిలా పీడిస్తోంది... పోనీ వాడి దగ్గరనుంచి ఉత్తరమేదైనా వస్తుందేమో ననుకుంటే — నేను నాలుగు వుత్తరాలు రాస్తే — వాడు ఏ ఒక్కదానికో జవాబు రాస్తాడు... ఇప్పుడు నిన్ను చూస్తుంటే— చలపతి నా కళ్ళముందే వున్నట్టు అనిపిస్తోంది బాబూ."

ఆమె చూపుల్లోనూ, మాటల్లోనూ చెప్పలేనంత సంతృప్తి కనిపించింది.

"చలపతి కూడా సరిగ్గా అలాగే అన్నాడు. మిమ్మల్ని నేను చూస్తే తనకూ చూసినట్టే వుంటుందన్నాడు."... ఆవిడకు మరింత ఉత్సాహాన్ని కలిగించాలనే ఉద్దేశ్యంతో అన్నాడు భానుమూర్తి.

"నిజమే బాబూ ! వాడికి నేనన్నా, చెల్లెలన్నా వల్లమాలిన ప్రేమ ! ఆ దిక్కుమాలిన దాని వలలోపడి, తన జీవితాన్ని పాడుచేసుకున్నాడు... మమ్మల్ని దిక్కులేని వాళ్లను చేసేశాడు... హాయిగా పెళ్ళి చేసుకుని సుఖంగా బ్రతకవలసిన ఈ వయసులో—వాడు అనుభవిస్తున్న జైలు జీవితాన్ని తలుచుకుంటే — నా మనసు మనసులో వుండదు బాబూ !" — ఆవిడ కన్నీరు పెట్టుకుంది.

ఆమెను చూస్తుంటే భానుమూర్తికి చాంద్‌బీబీ గుర్తుకొచ్చింది. ఆమెదీ దాదాపు

జరిగిన కథ — 6 : చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న వూరు వదలి హైదరాబాద్‌లో తన అక్క దగ్గరుంటున్న భానుమూర్తి, ఇల్లు అమ్మకం విషయంమీద తిరిగి ఆ వూరు వస్తాడు. అక్కడి ప్రదేశాలను చూస్తుంటే అతనికి గతస్మృతులు జ్ఞప్తికి వస్తూంటాయి. భానుమూర్తిని కరణంగారి అమ్మాయి సుధ పెళ్ళి చేసుకోమని అడుగగా, తనకా అర్హత కలిగినప్పుడు తప్పకుండా చేసుకొంటానని సమాధానమిస్తాడు. భానుమూర్తి తల్లిదండ్రులు పోయిన తరువాత అతని బాధ్యతను, అక్క జానకికి ఇష్టంలేకపోయినా బావ రాజారాం స్వీకరిస్తాడు. ఓ హత్యకేసులో ఇరుక్కుని జైలుకెళ్ళిన భానుమూర్తికి, అక్కడ చలపతితో పరిచయము అవుతుంది. అతను ఏ కారణాన జైల్లోపడ్డాడో భానుమూర్తికి చెప్తాడు. రాజారాం గుండెపోటుతో మరణిస్తాడు. జైలునుండి విడుదలైన భానుమూర్తి ఆయన అంత్యక్రియలు తానే చేస్తాడు. కొడుకు రామం కోరికమీద జానకి, ఆమె మిగతా పిల్లలతో పూనా వెళ్ళిపోతుంది. భానుమూర్తికి భాస్కర్రావ్‌తో పరిచయమేర్పడుతుంది.

ఇలాంటి పరిస్థితే! ఏ తల్లి అయినా, కొడుకు చచ్చిపోతే ఓ ఏడుపు ఏడ్చి వూరుకుంటుంది. కానీ ఇలా బ్రతికుండి కూడా కొరగాకుండా పోయిన కొడుకుంటే ఆ తల్లికి రోజూ మిగిలేది – అసంతృప్తీ, ఆవేదనా కాక మరేముంటాయి ?

"మీకు ఒంట్లో సుస్తీ ఏమిటి ?" కొంతసేపయ్యాక అడిగాడు భానుమూర్తి.

"కీళ్ళ నెప్పులు నాయనా! లేచే శక్తి పోయింది !"

"మీరేదో స్కూల్లో టీచరుగా పని చేస్తున్నారని చలపతి చెప్పేవాడు! మరి ఇప్పుడు మానేశారా ?"

"ఇంకా మానేయలేదు... శలవులో వున్నాను... శలవు మాత్రం ఎంత కాలం ఇస్తారు చెప్పు ? కొన్నాళ్ళ పూర్తి జీతం మీద శలవిచ్చారు. ఇప్పుడు సగం జీతం ఇస్తున్నారు... ఇంకో ఇరవై రోజులు పోతే అదీ వుండదు !" - నిట్టూర్చింది ఆవిడ.

"ఫరవాలేదులెండి! ఈ ఇరవై రోజుల్లోనూ మీకు తగ్గిపోతుంది. మంచి డాక్టరుకి చూపిద్దాం..."

"ఇంక ఏ డాక్టరు చూసీ ప్రయోజనం లేదు బాబూ !... అయినా ఇప్పుడు మందులు వాడుతూనే వున్నాను. రెండు రోజుల కొకసారి డాక్టరుగారొచ్చి చూస్తూనే వున్నారు."

అంతవరకూ అక్కడే గోడవారన నిలబడి – వాళ్ళ సంభాషణ వింటున్న ఆ అమ్మాయి – ఏదో గుర్తుకొచ్చినదానిలా వెళ్ళి – టేబులుమీదనున్న మందు బిళ్ళ ఒకటి తెచ్చి తల్లికిచ్చింది. ఆవిడ ఆ మాత్ర వేసుకున్న తర్వాత, మంచినీళ్ళు త్రాగించింది.

"పాపం! పొద్దున్న లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ ఇంటెడు చాకిరీ చేస్తుంది వెర్రినాగమ్మ !... వాళ్ళన్నయ్యను తలచుకోని రోజంటూ వుండదు."

ఆవిడ మాటలు విన్న భానుమూర్తి ఆ అమ్మాయివైపు చూశాడు. సన్నగా, నాజూగ్గా వుంది. కళ్ళల్లో ఎంతో వింత ఆకర్షణ కొట్టొచ్చినట్టు కనిపించింది. పైపైకి తరుముకొస్తున్న వయస్సుని చాలీచాలని పమిటతో కప్పుకుంది.

"నీ పేరేమిటమ్మా ?" అడిగాడు భానుమూర్తి.

"రాణి !"

"కళ్ళు చాలా అందంగా వుంటాయని – అది పుట్టినప్పుడు వాళ్ళ నాన్నగారే 'సులోచనారాణి' అని పేరు పెట్టారు" ఆవిడ చెప్పింది.

ఈసారి భానుమూర్తి రాణివైపు మరింత పరిశీలనగా చూశాడు.

విశాలమైన కళ్ళు, గిరజాలు తిరిగిన కురులు, చిన్న నుదురు, తీర్చిదిద్దినట్లున్న ముక్కు, చిన్న చిన్న పల్చని పెదాలు – అప్పుడప్పుడే విచ్చుకుంటున్న తెల్లగులాబీలా కనిపించింది రాణి.

"చదువుకుంటున్నావా ?" అడిగాడు.

"పదో క్లాసు చదివి మానేసింది బాబూ !... ప్రయివేటుగా మెట్రిక్కు చదివిస్తున్నాను. వయొలిన్‌కూడా నేర్చుకుంటోంది..." ఆవిడే చెప్పింది.

ఆ రాత్రి భానుమూర్తి అక్కడే వుండిపోయాడు.

చలపతి జైల్లో ఎలా గడుపుతూంటాడో అడిగి తెలుసుకున్న తరువాత, భానుమూర్తిని గురించిన వివరాలు కూడా



అడిగింది ఆవిడ. చిన్నప్పుడే తల్లితండ్రులను కోల్పోయి బావగారి దగ్గర పెరిగిన సంగతీ— ఈమధ్యనే ఆయన కూడా చనిపోతే తాను ఒంటరివాడైన సంగతీ – ఆమెకు చెప్పాడు.

"ఏం ఉద్యోగం చేస్తున్నావ్ బాబూ?" భానుమూర్తి భోజనం చేసిన తరువాత ఆవిడ ప్రశ్నించింది.

"ఇంకా ఉద్యోగమంటూ ఏదీ దొరక లేదు! దానికోసమే ప్రయత్నం చేస్తున్నాను. ఈలోగా ఓ స్నేహితుడు మాట సహాయం చేస్తే – రెండు సినిమాల్లో చిన్న వేషాలు దొరికాయి."

"అంటే మీరు సినిమాల్లో 'యాక్ట్' చేస్తున్నారన్న మాట!" ఆ గదిలోనే కూర్చుని ఏదో చదువుకుంటున్న రాణి ఆసక్తిగా అడిగింది.

"ఔను! రేపు తిరుపతిలో షూటింగుంది, వెళ్ళాలి!"

ఆ తరువాత రాణి – సినిమాలకు సంబంధించిన విశేషాలేవో అడుగుతుంటే –

"పొద్దుపోతోంది. ఇకనైనా అతన్ని పడుకోనివ్వు" అంటూ రాణిని మందలించిందావిడ.

కళ్ళు మూసుకుని పడుకున్న భానుమూర్తికి చాలాసేపు నిద్ర పట్టలేదు. అతని కళ్ళల్లో రాణి రూపలావణ్యాలు నిండిపోయాయి.

అనుభూతి – అనుబంధం

"రాణిని పెళ్ళి చేసుకుంటే బాగుండును!" అని పదేపదే మనసులోనె అనుకున్నాడు.

11

భానుమూర్తికి ఇప్పుడు క్షణం కూడా తీరిక దొరకటం లేదు. ఒకవేళ తీరిక దొరికితే, గతం తాలూకు ఆలోచనలన్నీ ఒక్కుమ్మడిగా చుట్టుముట్టి మనసును కలవర పెడతాయనే భయంతో సాధ్యమైనంత వరకూ తన దినచర్యలో తీరిక అనేది లేకుండా చేసుకుంటున్నాడు.

రాణితోబాటు, వాళ్ళమ్మగారు కూడా పట్టుపట్టిన కారణంగా, సత్రంలోంచి తన మకాం ఎత్తేసి, వాళ్ళింట్లోనే వుంటున్నాడు. తరచుగా షూటింగుల కంటూ ఎక్కడెక్కడికో వెళ్ళివస్తున్నాడు.

ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందీ లేకుండానే అతనికి రోజులు గడిచిపోతున్నాయి. నెలకు ఒకసారో, రెండుసార్లో – ఇంట్లోకి కావలసిన సరుకులన్నీ తానే కొని తెస్తున్నాడు. రాణికి వయొలిన్ నేర్పటానికి ప్రత్యేకించి ఓ ప్రయివేటు మాస్టర్ని ఏర్పాటు చేశాడు. తనకు పనేమీ లేనిరోజున ఇంట్లోనే వుండిపోయేవాడు.

రాత్రి సమయాల్లో నిద్రపట్టక – మనసు బాగాలేదనిపిస్తే రాణిని పిలిచి వయొలిన్ వాయించమనేవాడు. వయొలిన్ మీద దేవ గాంధారి రాగం వినిపిస్తుంటే - కళ్ళు మూసుకుని వింటూ, నిద్రలోకి జారిపోయేవాడు

ఓసారి భానుమూర్తి నటించిన సినిమా ఒకటి విడుదలయింది అడ్వాన్సుగా రెండు టిక్కెట్లు తెప్పించి – ఆదివారం మేట్నీకి రాణిని కూడా తీసుకువెళ్ళాడు. జనం వేలంవెర్రిగా చూడటానికి కావలసిన హంగులన్నీ ఆ సినిమాలో వున్నాయి. ఎందుకో ఒకదానికి హీరో, ఎవరినో ఒకర్ని పట్టుకుని చితక్కొట్టటం–హీరోయిన్‌లతో కలసి పిచ్చిగా డాన్సులు చేయటం – హాల్లో వున్న ప్రేక్షకులు ఈలలు వేస్తూ–చప్పట్లు కొట్టటం – అవన్నీ చాలా వుత్సాహంగానే చూసింది రాణి.

అలాంటి సన్నివేశాల్ని రాణి చూస్తున్నందుకు – భానుమూర్తి మాత్రం అప్పుడప్పుడు సిగ్గుపడ్డాడు.

స్టంటు సీనులు వచ్చినప్పుడు, అందులో తాను ఎక్కడ వున్నదీ చూపించాడు భానుమూర్తి.

సినిమా పూర్తయిన తరువాత – అక్కడకు దగ్గర్లో వున్న హోటల్లో ఇద్దరూ కాఫీ తాగి ఇంటికొచ్చేసరికి – 'హలో' అంటూ పలకరించాడు భాస్కర్రావ్.

"ఎంతసేపయిందీ మీరొచ్చి?" అడిగాడు భానుమూర్తి.

"ఇంతకుముందే వచ్చాను. మీరు మేట్నీకి వెళ్ళినట్లు చెప్పారు. ఎలాగా వచ్చే టైమయింది కదా అని కూర్చుండిపోయాను."

"మనం కల్సుకుని చాలా రోజులయింది. ఏమిటి విశేషాలు ?"

"ఈమధ్య మదరాసు వెళ్ళాను. పొద్దున్నే వచ్చాను." అని రెండు క్షణాలాగి – 'బయటకు పోదాం రండి' అన్నాడు భాస్కర్రావ్.

ఆ రాత్రికి తాను భోజనానికి రావటం లేదని రాణికి చెప్పి – తలుపులు దగ్గరగా వేసి – భాస్కర్రావుని అనుసరించాడు భానుమూర్తి.

"మదరాసులో రెండు కొత్త పిక్చర్లకు ఛాన్సొచ్చింది. మీ గురించి వాళ్ళకు చెప్పాను. ఒకదాంట్లో మీకు కాస్త మంచి వేషమే వుంటుంది. బహుశా ఓ పది రోజుల్లో

ఎందుకోసం?

ఇంతగా సాహిత్య పఠనం చేసేది ఎందుకోసం
నీతో సాహిత్య గోష్ఠి జరపాలని ...

ఇంతగా సంగీతం నేర్చినది ఎందుకోసం
నీతో కలసి పాడాలని ...

ఇంతగా నృత్యం నేర్చినది ఎందుకోసం
నీలా నేనూ నడవాలని ...

ఇంతగా కవితలు రాసేది ఎందుకోసం
నీ మాటలే కవితలుగా వ్రాసి చదవాలని ...

ఇంతగా రంగులు కలిపేది ఎందుకోసం
నీ రూపాన్ని చిత్రించి నా ఎదలో దాచుకోవాలని ...

ఇంతగా కోరేది ఏమిటని
నీవూ నేనూ యేకం కావాలని ...

– మల్లాది కామేశ్వరరావు, వి. దయానంద్.


తమ పిల్లల పౌష్టిక ఆహారం
గురించి తల్లులు బాధపడుతుంటారు.
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...
"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని
నాకు తెలుసు.
మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"
Horlicks
THE IDEAL FOOD DRINK
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది
Hx-6082 Tel



అనుభూతి - అనుబంధం

మీరు మద్రాసు రావాల్సివుంటుంది." వీధిలోకి వచ్చిన ఆటోరిక్షా ఎక్కాంతర్వాత అన్నాడు భాస్కర్రావ్

"థాంక్స్!" - కృతజ్ఞతాపూర్వకంగా చూశాడు భానుమూర్తి

మరికాసేపటికి ఆటోరిక్షా, ఆబిడ్స్‌లో వున్న పెద్ద 'బార్' ముందు ఆగింది లోపలకు వెళ్లి – ఓ మూల ఖాళీగా వున్న టేబులుముందు కూర్చున్నారు ఇద్దరూ

అక్కడి వెలుతురు పల్చగా, అందంగా వుంది ఆ అందమైన వెల్తుర్లో—ఇంకా అందంగావున్న ఓ యువతి తీయని గొంతులో హిందీ సినిమా పాటలు పాడుతోంది పక్క నున్న హిప్పీ కుర్రాళ్లు పాటకు వాయిద్యా లందిస్తున్నారు.

భానుమూర్తికి చాలా ఉత్సాహంగా వుంది

'వెరీ నైస్' అన్నాడు కొంచెం అస్పష్టంగా—మరి కొంచెం పైకి వినబడేలా.

"ఏమిటి? అమ్మాయా, పాటా?'

నవ్వుతూ అడిగాడు భాస్కర్రావ్.

"అది చెప్పటం కష్టమే! అమ్మాయి కంటే పాటా, పాటకంటే అమ్మాయా, ఒకదాని మించి మరొకటి."

బేరర్‌ని పిలిచి విస్కీ తెప్పించాడు భాస్కర్రావ్.

'చాలా రోజులయింది డ్రింక్ చేసి!" బాటిల్‌లోంచి విస్కీని గ్లాసుల్లోకి సమానంగా వంపుతూ అన్నాడు

దానికి కారణం ఏమిటని భాస్కర్రావ్ అడగలేదు. కానీ భానుమూర్తే గ్లాసులో వున్న విస్కీని ఒకసారి 'సిప్' చేసిన తర్వాత చెప్పాడు.

'కంపెనీ లేకపోతే నాకు తాగాలని పించదు" అని.

"అందుకే అన్నారు కాబోలు తాగుబోతు తోడు కోరుకుంటాడని!"

"అంటే మీ వుద్దేశ్యంలో మనం తాగుబోతులమా?"

"అస్తమానూ తాగేవాడే – తాను తాగుబోతునని ఒప్పుకోడు అడపా దడపా గొంతు తడుపుకునే మనం మాత్రం అలా ఎందుకనుకోవాలి?" అన్నాడు భాస్కర్రావ్

'పిల్ల జమిందార్'లో అక్కినేని

అంతవరకూ నాలుగయిదు హిందీ పాటలు పాడిన ఆ అమ్మాయి పక్కనే వున్న గదిలోకి వెళ్లిపోయింది. మరికొన్ని క్షణాల్లో అక్కడి దీపాలు కూడా ఆరిపోయాయి.

"ఇంక కేబరే మొదలవుతుంది." పక్క టేబులు దగ్గరి వ్యక్తి తన స్నేహితుడికి కాబోలు చెప్పాడు.

ఆ వెంటనే—మళ్లీ అక్కడ నీలం రంగు దీపాలు వెలిగాయి. కేబరే డాన్స్ మొదలయింది హిప్పీ కుర్రాళ్లు వాయిస్తున్న సంగీతానికి అనుకూలంగా ఒళ్ళంతా విరుచుకుంటూ ఇద్దరమ్మాయిలు డాన్స్ చేస్తున్నారు. వాళ్లు కట్టుకున్న పల్చని దుస్తుల్లోంచి వంపు సొంపులన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అలా డాన్స్ చేస్తూనే, ఆ అమ్మాయిలు డ్రింక్ చేస్తున్న వాళ్ళందరి దగ్గరకూ వెళ్లి — 'హలో' అని పలకరిస్తున్నారు కొందరిచేత మందు తాగిస్తున్నారు. మరి కొందరిచేత సిగరెట్టు కాల్పిస్తున్నారు. ఇంకొందరి నుదుటిమీద ముద్దుపెట్టుకుంటున్నారు.

"మరో హాఫ్ తీసుకుందామా?" అంతకుముందు తెచ్చిన విస్కీ అయిపోవటంతో భాస్కర్రావ్ అడిగాడు.

"నో...! ఇప్పుడే ప్లెజంట్‌గా వుంది" భానుమూర్తి మాటలూ కళ్లూ కూడా మత్తుగా వున్నాయి.

"అయితే మరి లేవండి!... వెడదాం!"

"ఎక్కడికీ?"

"స్వర్గానికి!... కమాన్" లేచాడు భాస్కర్రావ్.

ఇద్దరూ బయటకు వచ్చారు. రిక్షా ఎక్కారు.

"లకిడీకాపూల్!"

"అక్కడికెందుకూ?" రిక్షా బయల్దేరిన తర్వాత భానుమూర్తి అడిగాడు.

"మదరాసునుంచి ఓ పిట్టను తెచ్చాను. సినిమాల్లో ఛాన్స్ కావాలంది. నాకు కాంట్రాక్టు వచ్చిన రెండు పిక్చర్లలోనూ ఎక్స్‌ట్రా వేషాలిప్పిస్తానన్నాను. తెరమీద తన బొమ్మ కనిపిస్తే చాలు, ఎలాగైనా తన ఋణం తీర్చుకుంటానంది. అలా అయితే ఆ ఋణాన్ని ఇలా తీర్చుకోమన్నాను. ఇవాళా రేపూ మనతోనే వుంటుంది!"

"వెరీగుడ్! చాలా బాగుంది మీ ఐడియా!" నవ్వేశాడు భానుమూర్తి.

రిక్షా 'లకిడీకాపూల్' చేరుకుంది. అక్కడ దిగి, రిక్షావాలా చేతిలో రెండు రూపాయలు పెట్టాడు భాస్కర్రావ్.

అక్కడకు దగ్గరలోనేవున్న హోటల్లోకి వెళ్లారు ఇద్దరూ! లిఫ్ట్‌లో నాలుగో అంతస్థు చేరుకున్నారు. ఓ రూం దగ్గరకు వెళ్ళి 'బెల్' నొక్కాడు భాస్కర్రావు. తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా నిలబడివున్న యువతిని విశితంగా చూశాడు భానుమూర్తి బహుశా ఓ పాతికేళ్ళుంటాయేమో!... అంతవరకూ నిద్రలో వున్నది కాబోలు — ముఖంలో కొంచెం అలసట కనిపిస్తోంది. అయినా ఆమెలోని వయసు తెచ్చిన వంపుల్నీ — వచ్చని శరీరాన్నీ చూస్తుంటే భానుమూర్తిలో వెచ్చని కోరికలేవో వెన్నుతట్టాయి.

"ఈ రాత్రికి ఈ అమ్మాయి మీకు కంపెనీ ఇస్తుంది. నేను మా ఇంటికి పోవాలి. మా ఆవిడ నా కోసం వెయిట్ చేస్తూంటుంది. నేను వెడతాను."

"మరి......"

"మళ్లీ రేపు పొద్దున్నే వచ్చి కలుస్తాను లెండి ... బై!" భానుమూర్తి చెప్పబోయే దేమిటో వినిపించుకోకుండా — అక్కడ నుంచి వెళ్ళిపోయాడు భాస్కర్రావ్.

12

రంగురంగుల దీపాలతో, అందమైన అమ్మాయిలతో, రకరకాల దుకాణాలతో — ఎగ్జిబిషన్ హడావిడిగా వుంది. లౌడ్ స్పీకర్లు రణగొణధ్వని చేస్తున్నాయి

అక్కడక్కడ షాపుల దగ్గర బేరాలాడుతున్న అమ్మాయిలను చూస్తూ— ముందుకు నడుస్తున్న భానుమూర్తి ఎదురుగా కనిపించిన పిల్లవాడ్ని చూసి ఆగిపోయాడు. వాడికి నాలుగేళ్లు కూడా వుండి వుండవు. తెల్లగా బొద్దుగా వున్నాడు కళ్లు నలుపుకుంటూ ఏడుస్తున్నాడు పక్కన ఎవరూ



'చుట్టాలున్నారు జాగ్రత్త'లో ఒక దృశ్యం

పెద్దవాళ్లు కనిపించకపోవటంతో బహుశా ఆ పిల్లాడు తప్పిపోయి వుంటాడని వూహించాడు.

గబగబా వెళ్లి ఆ పిల్లవాణ్ణి ఎత్తుకున్నాడు.

"ఎవరబ్బాయివి బాబూ?" జేబురుమాలుతో వాడి కళ్లు తుడుస్తూ అడిగాడు.

జవాబు చెప్పకపోగా, ఆ పిల్లాడు మరి కాస్త ఏడుపు ఎక్కువ చేశాడు.

"అమ్మ కావాలా? నేను తీసుకెడతాను.

అనుభూతి - అనుబంధం

ఏడవకూడదు మరి! పోనీ నీ పేరేమిటో చెప్పు'' బుజ్జగిస్తూ అడిగాడు.

''నా...ని!'' ఎలాగో ఏడుపు ఆపి తన పేరు చెప్పాడు.

ఆ పిల్లాడ్ని తీసుకుని కంట్రోల్ రూమ్ దగ్గరకు వెళ్ళాడు భానుమూర్తి.

నానీ అనే పిల్లవాడు తప్పిపోయి అక్కడ వున్నాడనీ, అతని తాలూకు వారెవరయినా వచ్చి తీసుకెళ్ళవచ్చుననీ, లౌడ్ స్పీకర్ల ద్వారా అనౌన్స్ చేయించాడు.

మరి కొన్ని నిముషాలకే, ఓ యువకుడు ఆందోళనగా అక్కడకు వచ్చాడు. అతన్ని చూడగానే 'నాన్నా' అంటూ ఆ పిల్లాడు ఒక్క పరుగున అతని దగ్గరకు వెళ్ళాడు.

''ఇలాంటి చోటకు వచ్చినపుడు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోకపోతే ఎలా చెప్పండి?'' అతని దగ్గరకు వచ్చి అన్నాడు భానుమూర్తి.

''సారీ సార్! బట్టలకొట్టులో మేం ఏదో బేరం చేస్తున్నాం. ఈలోగానే వీడు మిస్సయిపోయాడు. లౌడ్ స్పీకర్‌లో అనౌన్స్‌మెంట్ విని మేం పరుగెత్తుకుని వచ్చాం.'' బాబుని ఎత్తుకుని, ముఖం తుడుస్తూ అన్నాడతను.

''తప్పిపోయి ఏడుస్తూంటే, నేనే ఇక్కడకు తీసుకొచ్చి అనౌన్స్‌మెంట్ ఇప్పించాను. నయం! మీరు తొందరగానే వచ్చారు.''

''థాంక్స్!'' కృతజ్ఞతలు తెలుపుకున్నాడు ఆ యువకుడు.

అంతలోనే అక్కడకు ఓ యువతి కంగారు పడుతూ వచ్చింది

'అమ్మయ్య! మన నానిగాడే కదా! మమ్మల్ని హడలగొట్టావ్ కదరా వెధవా!'' అంటూ ముద్దు ముద్దుగానే ఆ పిల్లాడ్ని చివాట్లు వేసింది.

''ఇదిగో! వీరే ముందు మన కుర్రాణ్ణి చూసి — ఇక్కడకు తీసుకొచ్చి అనౌన్స్ చేయించారట!'' భానుమూర్తిని ఆమెకు పరిచయం చేస్తూ అన్నాడు అతను.

ఆమెను చూసిన భానుమూర్తి సంభ్రమాశ్చర్యాలతో ఉక్కిరి బిక్కిరయ్యాడు

''నువ్... నువ్వు సీతామహలక్ష్మివి కదూ! అంటే ఈ అబ్బాయి. మీ అబ్బాయన్న మాట!'' ఆశ్చర్యం నుంచి తేరుకొనకుండానే అడిగాడు.

ఆమె పరిస్థితీ దాదాపు అలాగే వుంది.

''ఈయన నీకు తెలుసా?'' అతనడిగాడు భార్యని.

భానుమూర్తితో తన పరిచయాన్ని చెప్పింది సీతామహలక్ష్మి.

''నువ్ ఈ ఊళ్ళోనే వుంటున్నావా?'' అడిగాడు భానుమూర్తి.

''ఔను! ఈమధ్యే ఇక్కడకు వచ్చాం. ఇంతకుముందు విశాఖపట్నంలో వుండేవాళ్ళం. నాన్నగారు కూడా ఇక్కడే వుంటున్నారు.'' ఎంతో ఉత్సాహంతో చెప్పింది సీతామహలక్ష్మి.

''మిమ్మల్ని చూసి అప్పుడే నాలుగేళ్ళయిపోయింది'' — తన వారిని చూసినంత సంబరంతో అన్నాడు భానుమూర్తి.

''నిజమే! కానీ నాన్నగారు మాత్రం నిన్ను తలుచుకోని రోజంటూ వుండదు. పద మా యింటికి పోదాం.''

అప్పటికే తొమ్మిది గంటలయిపోవటం వల్ల — మర్నాడు సాయంత్రం వస్తానని వాళ్ళకు చెప్పి, వాళ్ళ అడ్రస్ తీసుకున్నాడు భానుమూర్తి.

''తప్పకుండా రావాలి! మీ కోసం ఎదురు చూస్తుంటాం!'' అని మరీ మరీ చెప్పి— అతను ముందుకు నడిచాడు.

వాళ్ళు వెళ్ళిన వైపే కొన్ని క్షణాలు చూస్తూ నిలబడిపోయాడు భానుమూర్తి.

సీతామహలక్ష్మి ఇప్పుడు బాగానే వుంది. వయసుతోబాటు మరికొంత నాజూకు తనం కూడా ఆమెలో కనిపిస్తోంది. మాధవరావు గారు ఎలావున్నారో?

ఆ మర్నాడు సాయంత్రం నాలుగియ్యే సరికి — వాళ్ళింటికి చేరుకున్నాడు భానుమూర్తి.


ఓ పెద్ద కాంపౌండులో అందమైన మేడ! ఆ మేడకు వెనుక భాగంలో వున్న ఔట్ హౌస్ అది! రెండే గదులున్నాయి. రెండు గదులూ విశాలంగా, శుభ్రంగా వున్నాయి. ఓ గదిలో మూల టేబిల్ మీద ట్రాన్సిస్టరు రేడియో, ఒకటి రెండు వార పత్రికలూ వున్నాయి.

భానుమూర్తిని చూసి సాదరంగా ఆహ్వానించారు మాధవరావుగారు. ఆయన అప్పటికంటే బాగా ఆరోగ్యంగా కనిపించారు. చేతికర్ర సాయంతో నడవ గలుగుతున్నారు.

భానుమూర్తి కూర్చున్న తరువాత తమ అల్లుడ్ని పరిచయం చేశారాయన.



'పసుపు పారాణి'లో మురళీమోహన్, సుజాత



చలం సమర్పించు
శ్రీరమణ చిత్ర వారి
సన్నాయి అప్పన్న
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం
దీపక్
నిర్వహణ
ఎమ్.ఎ.రెడ్డి
నిర్మాతలు
రవి.హరి
సంగీతం G.K.వెంకటేష్
సీడెడ్:
వి.యం.సి
SREE PUBS
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర



'ప్రేమ తరంగాలు'లో ఒక సన్నివేశం

డాక్టర్ మాలతి

కాకినాడ సమీపాన వేలంగిలో మొదటి షెడ్యూల్, కాకినాడ టౌన్‌లో రెండవ షెడ్యూల్‌తో మూడొంతులు తయారైన శ్రీ గురురాజా ఆర్ట్ ప్రొడక్షన్స్ చివరి షెడ్యూల్ జూన్ 2 నుండి 12 వరకు హైదరాబాద్‌లో సారథి స్టూడియోస్‌లో జరిగింది. "దీంతో షూటింగ్ ఘట్టం ముగిసింది," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రచించి దర్శకత్వం నెరపిన అట్లూరి మధుసూదనరావు. ఈయన కె. బి. తిలక్, వి. మధుసూదనరావు, జి. విశ్వనాథం ప్రభృతి దిగ్దర్శకులవద్ద శిష్యరికం చేసి, దాదాపు ఇరవై ఏళ్ళుగా సినిమా రంగంలోని అన్ని శాఖల్లోనూ క్షుణ్ణంగా అనుభవం గడించారు. శ్రీధర్, నారాయణరావు, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, పవన్‌కుమార్, సువర్ణ, ఝాన్సి, మణిశ్రీ, పుష్పకుమారి, బేబీ సరస్వతి పాల్గొన్నారు. లక్ష్మీకిరణ్ సంగీతం, ఎ. ప్రభాకర్ ఛాయ, కె. వి. నాగేశ్వరరావు కూర్పులో బి. రామకృష్ణారావు, వి. ఎస్. చౌదరి నిర్మాతలు. పి. రాజగోపాల్ ప్రొడక్షన్ చీఫ్.



ఇటీవల పద్మాలయా వారి "టక్కర్" చిత్రం విడుదల సందర్భంగా బొంబాయి వెళ్ళిన కృష్ణ, విజయనిర్మలలకు అక్కడి కృష్ణ అభిమాన సాంస్కృతిక సంఘం వారు ఘనమైన స్వాగతం యిచ్చారు. పై చిత్రంలో ఎడమనుంచి జి. రాజేష్, డా. యు. ఎస్. రావు, కృష్ణ, విజయనిర్మల, యం. దేవదాసు, జి. లింగేశ్వరలున్నారు. ఈ అభిమాన సంఘం ఫిబ్రవరి 21, 1975లో స్థాపించారు. కార్యదర్శి జి. రాజేష్. [—[illegible]]

సినిమా


గీతం - సంగీతం

సుప్రసిద్ధ తమిళ కవి కణ్ణదాసన్, ఎం. ఎస్. విశ్వనాథం స్వరకల్పనలో ఒక పాటను పది నిమిషాల్లో రాశారు. అది 'సెంజిల్ ఓర్ ఆలయం'లోని 'ముత్తాన ముత్తల్లవో' అనే పాట. ఇద్దరికీ మరో పాట సృష్టించడానికి నాలుగు నెలలు బుర్రలు వేడెక్కించుకోవాల్సొచ్చింది. ఇది 'నెంజమ్ మరుప్పదిల్లై' అనే పాట — ఇదే పేరు గల చిత్రంలోనిది.

ఏడవ ఏట నెలకు రెండు రూపాయల జీతంమీద ఒక నాటక కంపెనీలో బాల నటుడుగా వృత్తి ప్రారంభించిన ఎం. ఎస్. విశ్వనాథం తొలుత పడ్డ కష్టాలు ఇంతా అంతా కాదు. 16వ ఏట 'వైరం' నాటక కంపెనీలో పని చేస్తున్నప్పుడు ఒక నెక్లెస్ చోరీ జరిగి, ఆ నేరం ఎం. ఎస్. వి. మీద పడింది. అతన్ని పోలీసులు అరెస్టు చేసి, చెయ్యి చేసుకున్నారుకూడా. చివరికా నెక్లెసు ఆ నాటక కంపెనీ యజమాని చెట్టియార్ తలగడ కిందే కనిపించింది... జూపిటర్ చిత్ర నిర్మాణ సంస్థలో ఆఫీస్ బాయ్‌గా, హార్మోనిస్టుగా, సహాయ సంగీత దర్శకుడిగా, తర్వాత సంగీత దర్శకుడిగా అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అందుకున్న ఎం. ఎస్. వి. — ఒకప్పుడు సినిమాలలో ఛాన్సులకు ప్రయత్నించిన సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్ పాట విని, ఇనాంగా రెండు రూపాయలిచ్చారు. ఆ రెండు రూపాయలూ ఇప్పటికీ మహదేవన్‌వద్ద ఉన్నాయి.

* * *

రెండవసారి అత్యుత్తమ సంగీత దర్శకుడుగా 'శంకరాభరణం' చిత్రం ద్వారా దేశీయ గౌరవం పొందిన మహదేవన్ 1918లో జన్మించారు. 1940లో సినిమా రంగంలో ప్రవేశించారు. ఈ 40 ఏళ్ళలో 364 చిత్రాలకు సంగీతమిచ్చారు. ట్యూన్‌లకు పాటలు రాయించడంకన్నా కవులు రాసిన గీతాలకు బాణీలు కూర్చడమే మంచిదనీ, అప్పుడే కవులు తమ మదిలో మెదిలే భావాలను స్వేచ్ఛగా వెలిబుచ్చడానికి వీలవుతుందనీ అంటారు మహదేవన్. "నాకు కర్నాటక సంగీతంలో 16 రాగాలే క్షుణ్ణంగా తెలుసు. వాటితోనే ఇంతవరకు బాణీలు కూర్చుతూ వచ్చాను. 'శంకరాభరణం' తర్వాత రిటైరవ్వాలనుకున్నాను. వీలుపడలేదు. ఎందుకంటే — అప్పటికే నేను అంగీకరించిన 30 చిత్రాలు పూర్తవ్వాలి. వాటి తర్వాత చిత్రసీమ నుంచి విరమించి, నా శేష జీవితాన్ని సంగీత సాధనలో గడపాలని ఉంది," అన్నారు మహదేవన్.



పెన్సిళ్ళన్నీ ఆకారానికి సమానమే
కాని ఈ రకం మట్టుకు దీర్ఘకాలం వ్రాస్తాయి.

నటరాజ్ పెన్సిళ్ళు

గ్యారంటీ : చెక్కుతున్నప్పుడు విరగదు. ఎందుకంటే, దీని "బాండెడ్ లెడ్", మిగిలిన వాటి కంటె ధాటీగా పని చేస్తుంది. మరి పెన్సిల్ ఎంత తక్కువ విరిగితే అంత ఎక్కువ కాలం మన్ను-తుందన్న విషయం మీకు తెల్సుకదూ !



గ్యారంటీ: అతి మృదువుగా, అతినల్లగా వ్రాస్తుంది. ఎందుకంటె, నటరాజ్ అసమానమైన లెడ్ ఫార్ములా కలిగివుంది. మైక్రొనైజ్డ్ గ్రాఫైట్ మరియు క్లేల మిశ్రమము.

ఇంకా, అతి ప్రత్యేకమైన శ్రేణిలో అప్సరా పెన్సిళ్ళు ! రాయుటకు, రంగులు వేయుటకు, డ్రాయింగుకు మరియు గ్లాస్ మార్కింగ్ ల కొరకు.

నటరాజ్ దీర్ఘజీవంగల పెన్సిళ్ళు

హిందుస్థాన్ పెన్సిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 79 పాల్టన్ రోడ్, బొంబాయి 400 001.

OBM/4080/TL

దొంగలకు దొరకనిది



ఇందుర్తి సత్యనా

ఈ కొండలూ, లోయలూ బాగుంటయ్యని కొంతమంది చెబితే, నిజంగానే బాగున్నట్లయితే, తర్వాతి సినిమా యీ ప్రాంతంలోనే తీద్దాం అనే ఉద్దేశంతో అటు వెళ్ళాను. ఉదయం ఒక్కడినే కార్లో బయల్దేరి వెళుతూంటే, నిజంగానే అక్కడ యింకా మనుష్యుల ప్రభావం ఎక్కువగా పడవందు వల్లనేమో అంతా మనోహరంగా, సుందరంగా ఉండి, ఆహ్లాదాన్ని కలిగించసాగింది.

ఎంతసేపు ఆ పరిస్థితిలో ఉన్నానోగాని దాహం అనిపించి చూసుకొంటే టైము పదకొండు దాటుతూంది. ఎండ కొద్దిగా తీవ్రమౌతుందప్పుడే. వాటర్‌బాగ్‌లో చూద్దామన్నా ఒక్క చుక్క నీరైనా కనిపించలేదు.

దగ్గర్లోనే ఏదో కొండవాగు గల గల వినిపిస్తూంటే కారు ఆపి దిగాను. మామూలప్పుడైతే నేనేమిటి, యిలా ఎక్కడబడితే అక్కడ, ఏదిబడితే అది తాగేయడమేమిటనే అహం అడ్డొచ్చేదేమోగాని, ఆ ప్రకృతి నాలోని సహజగుణాల్ని మేల్కొల్పిందేమో. నాకు తెలియకుండానే అటుకేసి సాగాను.

కొంత దూరం వెళ్ళగానే వినిపించిందా ధ్వని. యిప్పుడాలోచిస్తే, ఏదో ఉదాహరణలిచ్చి దాన్ని కొంతవరకు వివరించగలనేమోగాని, అప్పుడు – ఆ ధ్వని విన్న క్షణం నాలో ఆలోచనలన్నీ నశించినై. ఏంచేస్తున్నానో, అసలు నేనెవర్నో కూడా నాకు తెల్సి ఉండదా క్షణంలో. అలా నడుస్తూ ఆ ధ్వని బయల్దేరుతూన్న వైపు సాగిపోయాను. ఎలాగో చేరుకొన్నానా ప్రదేశానికి.

అక్కడ – సెలయేరు పక్కనే పచ్చని పచ్చిక. అంత ఎండలోనూ చల్లని నీడనిస్తూ రావిచెట్టు. దానికింద పెద్దబండ. బండమీద అతను! అతని చేతులలో మురళి!! మురళికి దగ్గరగా పెదాలు.

మనసులోని భావాలను, అనుభూతులను వెల్లడించే ప్రతీదీ భాషే! కాని రమ్యంగా, సొంపుగా తెలియజెప్పేది కళ. కొన్ని భావాలను, అనుభూతులను ఏ భాషలోనూ, ఏ కళతోనూ తెలియజేయలేము. వాటి ననుభవించిన మరో మనసు మాత్రమే అర్థం చేసుకోగలుగుతుంది.

అప్పటి నా మనఃస్థితి అదే. అతను వినిపించే ధ్వని అలాటిదే. ఆ పరిసరాలూ, ఆ పరిస్థితి అంత గమ్మత్తయినవే. నేనే కాదు, మేతకు వచ్చిన పది పదిహేను పశువులూ పడుకొనో, నించొనో అతనికేసే మొరలెత్తి చూస్తూ నిస్పందేహంగా – అతను ప్రదర్శిస్తున్న కళనే ఆస్వాదిస్తున్నాయి.

నా మనసు ఆనందంతో గంతులేస్తోంది. నాకు తెలుసు, నూటికో కోటికో ఒక జీవికే యింత అదృష్టం పరిస్తుందని. అందుకే చెవులొప్పగించి వింటున్నాను, చెవిటివాడిని కానందుకు నన్నభినందించుకొంటూ. నా జీవితంలో నిస్పందేహంగా నేను విన్న మనోహర ధ్వని అదే.

అతనెందుకో అకస్మాత్తుగా మురళి ఊదడం ఆపేశాడు. పశువులు తిరిగి మేతకుపక్రమించినై. వాటికి అలవాటేనేమో యీ పరిణామం. నాకు మాత్రం అలా ఆగిపోవడంవల్ల చాలా బాధవేసింది.

అతనికేసి పరిశీలనగా చూసాను. పదహారే

ళ్ళుంటాయేమో. సన్నగా, పొడుగ్గా, మెలికలు తిరిగిన కండలతో, ఎర్రగా ఉన్నాడు. ఒంటిమీద

గోచీ తప్ప ఏమీలేదు.

ఉంగరాలు తిరిగిన రాగిజుట్టు, విశాలమైన

దురు, దట్టమైన కనుబొమ్మల క్రింద వింత ంతితో చిన్న కళ్ళు, పొడవైన ముక్కు, నూనూగు మీసాలు, ఎర్రని చిన్న పెదాలు, బిగించి ట్టున్న గడ్డం, పొడవైన మెడ... ఎవరితను!

అదే అడిగాను.

నవ్వాడు మనోహరంగా. తెల్లని పలువరస మెరుపులా మెరిసింది.

'పశువుల కాపరి' అర్థంలేని నా ప్రశ్నకు నాకే సమాధానం స్ఫురించింది.



"ఎవరు నేర్పారు మురళి వాయించడం?" అడిగాను తిరిగి.

"మురళి వాయించడం నేర్పుతారా!" నవ్వాడు.

ఔను! చేపకు ఈదడం, నెమలికి ఆడటం, పక్షికి ఎగరడం నేర్పుతారా!

"నిన్నేమని పిలుస్తారు?" అడిగాను.

"బిల్లా"

"బిల్లా! నీకు అమ్మా, నాన్నా ఉన్నారా?"

"లేరుగా!"

"ఎవరున్నారు?"

"లేనివాళ్ళు తప్ప మిగిలిన వాళ్ళంతా ఉన్నట్టేగా!"

"నాతో వచ్చెయ్."

"ఎందుకు?"

"నువ్వు మురళి బాగా వాయిస్తావు."

"బాగా ఏమిటి? బాగా ఉండటం, లేక పోవడం ఉంటయ్యా యిందులో!"

"ఆఁ! ఆ విషయం తెలియక పోవడంవల్లనే అంత బాగా వాయించ గలుగుతున్నావు."

"ఏమో! నాకర్థం కావడంలేదు."

"పోన్లే! నాతో వచ్చెయ్. పశువులూ, కొండలూ వినడానికేనా నీ కళంతా! రా! నిన్ను సినిమాలో తీసుకొంటాను. నీతో ప్రోగ్రాంస్ యిప్పిస్తాను. లోకంతో సలాములు చేయిస్తాను" ఆవేశం రెచ్చిపోయింది నాలో.

"నాకిక్కడే బాగుంది. నేనెటూ రాను."

"ఛా! అదేం మాట! నీ కళంతా యిలా వ్యర్థం చేస్తావా?"

"మీ మాటలు, అసలు నేనెందుకు, ఎక్కడికి రావాలో నాకర్థంకావడం లేదు. నా మురళి నేను వాయించుకొంటే ఎవరో ఎందుకు వినడం? నాకెందుకు అందరూ సలాములు చేయడం?"

"నీ కవసరం లేదు సరే! నీ కళ విని ఆనందించాలి లోకమంతా."

"వినాలంటే ఆ లోకాన్నే యిక్కడకు రమ్మనమను. నేను నా తృప్తికోసం మురళి ఊదుతున్నాను. నీ లోకం కోసం కాదు."

"అది స్వార్థం! కళాకారుడు జాతి సొమ్ము. నీకు స్వార్థం ఉండకూడదు."

"నువ్వు చెప్పేదానికి అర్థం లేదు. ఆ మాటలు అనవసరం. నీకు దప్పికగా ఉంది కదూ?"

నా దప్పిక నాకు గుర్తొచ్చింది! అతను తన ఆనప బుర్రలోని చల్లగా, తియ్యగా ఉన్న నీరు నాకు పోసాడు. తన చద్దిమూట విప్పి, వద్దన్నా ఆవకాయ, పెరుగు వేసిన అన్నం పెట్టాడు.

యిప్పుడు అతను నాకు చాలా సామాన్యంగా, అడవి మనిషిలా కనిపించసాగాడు.

కాసేపటికి తన మురళి తీసి తిరిగి ఊద సాగాడు. మళ్ళా అదే విచిత్రం! నన్ను నేనే మరచిపోయాను. మురళి వాయిస్తుండగా అతన్ని తదేకంగా చూసాను. నిష్ణాతులైన కళాకారుల కళ్ళలో కనిపించే గర్వం, తీవి, వెలుగు కనిపించాయి అతని కళ్ళలో.

దొంగలకు దొరకనిది

కొంతసేపటికి ఆపేసాడతను తన కళా ప్రదర్శన. ఈ లోకంలోకి వచ్చాను నేను.

తర్వాత చెప్పాడు —

తను ఎనిమిదేళ్ళుగా యిలా యీ మురళినే ఉపయోగిస్తున్నాననీ, తన చిన్నతనంలో యిలా పశువులు మేపుతుండగా, ఎవరో కొండదొం తన దగ్గరకు దప్పికతోవచ్చి, తనిచ్చిన నీరు తాగి, తనకీ మురళి బహూకరించాడనీ, ఈ మురళి తనకు ఎక్కడలేని సుఖ సంతోషాలను ప్రసాదిస్తుందనీ, దానిని పోగొట్టుకోవద్దని చెప్పాడనీను.

నా కప్పుడు అర్థమైంది, ఈ సామాన్య యువకుడికి అంత కళ ఎలా అబ్బిందో. యిది అతని చేతిలోని మురళి మహాత్మ్యమేగాని, అతని ఘనత ఏమీకాదని. ఈ మురళి కూడా కొండ దొరలు ప్రదర్శించే విద్యలనించి ఉద్భవించిన మరో అద్భుతమనీను.

ఈ మూర్ఖ కళాకారుడు లోకం మధ్యలోకి స్వార్థంతో రాకుండా వున్నందుకు, ఆ వాద్యం తస్కరించి మరో కళాకారుణ్ణి తయారుచేయడానికే నిశ్చయించుకొన్నాను.

"నాతో వస్తావా ? ఒక్కసారిరా ! నీ కక్కడ బాగా లేకపోతే తిరిగి వచ్చేద్దువుగాని" ఆఖరిసారి అడిగాను.

"ఈ కొండలు, లోయలూ, నా పశువులు బంధువులు కాకపోయినా, నా యీ మనుషులు — యింతకన్నా నాకు తృప్తిని, ఆనందాన్ని కలిగించేవి ఏవీ లేవు. వున్నా వాటి కోసం పరుగులు తీయను, నాకొద్దు" ఖచ్చితంగా చెప్పేశాడతను.

"నాకు మంచినీళ్ళు కావాలి" అడిగాను.

అతను అనపబుర్ర తీసి చూశాడు. అందులో నీళ్ళు అయిపోయాయని నాకు ముందే తెలుసు.

"ఉండు ! వాగు దగ్గరకెళ్ళి తెస్తాను" అంటూ లేచాడతను.

"నీ మురళి నా కిచ్చిపో ! కాలక్షేపానికి వాయిస్తూంటాను" అడిగాను అతను ప్రతిధ్వనించకుండా జాగ్రత్త పడుతూ.

"నీవూ ఊదగలవా ? యింత సేపూ చెప్ప లేదేం !"

"ఏదో ! నీలా మాత్రం సృష్టిలో ఎవరి వల్లా కాదు."

అతను నవ్వుతూ తన మురళి తీసి నాకిచ్చి వెళ్ళిపోయాడు. దాన్ని తీసుకొని అత్యంత వేగంగా, నా జీవితంలో మొదటిసారి, ఆఖరిసారిగా, దొంగతనం చేస్తున్న ఆరాటంలో నా కారు చేరుకొన్నాను.

* * *

"మీరు చెబితే నిజమే అనుకొన్నా. ఈ మురళి ఏ మంత్రంతోనూ, తంత్రంతోనూ తయారుచేసింది కాదు. మామూలు వెదురు కొమ్మతో చేసిందే" అంటూ నవ్వాడు నెడుంజెళియన్.

అతను నా చిత్రాలకు సంగీత దర్శకత్వం వహిస్తుంటాడు. స్వతహాగా గొప్ప కళాకారుడు. రావడం రావడం యితని దగ్గరకే వచ్చి, నేను తెచ్చిన మురళి, నే చూసిన యువకుని గురించి కథలా చెప్పేశాను. అతను అలవాటులేని వాద్యంతో కాసేపు తంటాలుపడి, చివరికెలాగో కాసేపు దానిని పలికించి నవ్వుతూ ఆ మాటలు చెప్పాడు.

"నీ వేమీ పొరపడటం లేదుగదా ! నిజమేనా! మరోసారి ప్రయత్నించు" అన్నాను నిరాశగా.

"ఎన్నిసార్లు ప్రయత్నించినా అంతే ! కళాకారుని గొప్పేగాని, ఈ వాద్యంలో అదనంగా కల్పించబడ్డ సౌకర్యమేమీ లేదు."

"అరే ! అనవసరంగా అతని దగ్గర్నించి ఎనిమిదేళ్ళు ప్రాణ సమంగా దాచుకొన్న వస్తువు తస్కరించానే. అతనెంత బాధపడుతున్నాడో ! అతను రేపట్నించి ఎలా గడుపుతాడు ?" బాధపడ్డాను.

"మహా చక్కగా గడుపుతాడు, నిమిషంలో మరో మురళి తయారుచేసుకొని. మీరెక్కడ తనను లాక్కువస్తారోనని ఓ కథ అల్లి మీకు మస్కా కొట్టాడు. అతనను కొన్నట్టే అతన్ని కాక, అతని మురళిని పట్టుకొచ్చారు. ఎవడో తెలివైన ఘటం" అంటూ గలగలా నవ్వాడు నెడుంజెళియన్.

"అంతేనా !" అంటూ చేసేదిలేక నేనూ నవ్వాను.

* * *

తర్వాత నెలకనుకొంటాను, ఆ ప్రాంతంలో సినిమా తియ్యడానికే నిశ్చయించుకొని, మా యూనిట్‌లో కొంతమంది ముఖ్యులతో, ఒక కారులో బయల్దేరాను, వారికి ముందుగా ఆ ప్రదేశాలు చూపుదామని.

"నేనూ వస్తా సరదగా" అన్నాడు నెడుంజెళియన్.

కాని నాకు తెలుసు, నేను చెప్పిన యువకుణ్ణి చూద్దామనే అతను బయల్దేరాడని.

ఉపయోగపడని దొంగసొమ్ము తిరిగి యిచ్చేద్దామని ఆ మురళి తీసుకొన్నాను బయల్దేరే టప్పుడు.

* * *

మా యూనిట్‌ను గెస్టుహౌస్‌లో వదలి, 'సాయంత్రం సైటు చూడ్డానికి వెళ్దాం రెస్టు తీసుకోమ'ని, ఆ మధ్యాహ్నం నేనూ నెడుంజెళియన్ బయల్దేరాం.

దాదాపు కొండవాగు దగ్గరకు వచ్చినా, నేనూహించిన మురళీగానం నాకు వినిపించలేదు. దారి తప్పానా ? అని అనుమానం కలిగినా, నాకు కొన్ని కొండ గుర్తుల మూలంగా సరిగ్గానే వస్తున్నట్లు అనిపించి చివరికా ప్రదేశాన్ని చేరుకోగలిగాను.

కాని అక్కడి దృశ్యం చూసి, నేనూ, నాకంటే ఎక్కువ నెడుంజెళియన్ నిర్ఘాంతపోయాం.

అక్కడ ఉన్న పది పశువులలో కొన్ని పిచ్చెత్తినట్లు కుమ్ముకుంటుంటే, కొన్ని నేలమీద గిట్టలతో కొట్టి దుమ్ము లేపుతున్నై. కొన్ని అలాగే పడుకొని దీనంగా చూస్తున్నాయి అతన్ని !

అతను ... ఒక నెలలో మనుషులలో అంత మార్పొస్తుందని ఎవరు చెప్పినా నమ్మేవాణ్ణి కాదు. అస్థిపంజరానికి చర్మం అంటించినట్లున్నాడు. జుట్టు సగం వూడిపోయింది. కళ్ళు గాజు గోళీల్లా అయి లోపలకి పోయాయి. ర్వం బుగ్గలుండే చోట రెండు గోతుల్లా వున్నై. మా రాకనే గుర్తించకుండా అతను మురళి తయారు చేస్తున్నాడు. అతని చుట్టూ గుట్టలు గుట్టలుగా వెదురు గొట్టాలతో తయారు చేసిన వేణువులే ! అతనేం చేస్తున్నాడో అర్థమైంది నాకు.


"బిల్లా" భయంగా పిల్చాను.

యిటు తిరిగాడు.

సరిపోయింది ! నేను చేసిన దొంగతనానికి సరిపోయే శిక్ష ఆ చూపుతోనే వేసేసాడు !'

తట్టుకోలేకపోయాను. "యిదిగో నీ మురళి" అన్నాను.

అతను చటుక్కున లేచివచ్చి, నా చేతిలోని



తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

వి. ఆర్. ఎమ్. — సికిందరాబాదు

ముందుకు సాగడం ఎలా ?

★ విన్నటి విషాదాన్ని వెనక్కి వదలడమే — నేడు ముందుకి సాగడం.

జి. ఎల్. ఆర్. — సునాబేడ

ఏమండీ! కృతజ్ఞతకు, కృతఘ్నతకు తేడా ఏమిటి ?

★ కృతజ్ఞత — చేసిన మేలు మరిచి పోక పోవడం. కృతఘ్నత — చేసినమేలు చెప్పి చెప్పి చంపడం!

కె. జి. హెచ్. — కుప్పం

భావ కవిత్వానికి, అభ్యుదయ కవిత్వానికి తేడా?

★ ఏముందీ! ఒక దానికి జనపాలూ మరొక దానికి — దివిటీలూ !

కె. వి. ఎస్. — నరసాపూరు

...ఒక పాటలో హీరోయిన్ పైట లేపేసి వక్ష సంపద తెలుగు ప్రేక్షకులకు చూపించింది. సిగ్గు, శరం, అభిమానం వదిలేసింది. కనీసం సెన్సారు సభ్యులైన మీరు చూసి ఆ దృశ్యం ఎందుకు కత్తిరించలేదు?

★ క్షమించాలి. 1. అందరు సభ్యులూ అన్ని తెలుగు సినిమాలూ చూడరు. 2. వల్లురేసి సభ్యులు చూస్తారు. 3 బాధ్యత అందరిదీ ఎవరిదీ లేదు. 4. ఓట్లు ఎవరికొస్తే వాళ్ళు గెలిచినట్లు ఎలా లెక్కో — కట్సుకీ అంతే. అడవిలో ఏడిస్తే ఎవరి కొడుకువురా ? అని అడిగే దిక్కుంటుందా ! రెండు చేతులు కలిస్తే తప్పట్లు. ఒక్క చేత్తో — మొత్తుకోవడమే అవుతుంది. అంచేత అంతా కలసి ప్రేక్షకులనే తప్పు పడుతున్నారు కనుక — అలాంటి దృశ్యాలు చూసి ఈలలు వేసి, తప్పట్లు కొట్టి, డబ్బులు విసిరే కంటే రాళ్ళు విసరండి. తెరలు చించండి. ఏమైనా ఫలితం వుండవచ్చు.

యు. యు. యు. — ఎమ్మిగనూరు

వార్ధక్యం, వివాహం అంతా కోరుతారు. తీరా— పొందాక విచారిస్తారు. ఎందుకని ?

★ ఎందుకేమిటి ? వివాహం బాధ్యతని తలకెత్తితే — వార్ధక్యం సుఖాన్ని దూరం చేస్తుంది — అందుకని !

సి ఆర్. ఎస్. — ఖమ్మం

మగవారి కన్నా ఆడవారిలో అతి వాగుడెక్కువ ఎందుకంటారు?

★ ఇంటి దగ్గిర మగవాళ్ళతో వాగి వాగి అనుకుంటున్నాను శ్రీనివాస్ గారూ (మనలో మనమాట — నాల్గురోడ్ల కూడలిలో, కాఫీ హోటళ్ల ముందు — అంతెందుకు రోడ్డుమీద 'సామూహికంగా' నడుస్తూ చుట్టూ ప్రపంచాన్ని గుర్తించనంతగా గాసిప్‌లో లీనమై పోయేది — మీ మగవాళ్ళే! ఆడాళ్ళ కనీసం ఎవరైనా వింటే నవ్వుతారేమోనని— అటూ యిటూ చూస్తారు! !)

ఎమ్. ఆర్ ఆర్. — బైపల్లి

నా స్నేహితుడికి చిన్న సూక్తి చెప్పాను. ఏమిటంటే, నిన్ను ప్రేమించిన వ్యక్తి ఎవరినైనా ప్రేమిస్తే వారి ప్రేమకు అడ్డురాకు. ఇంకొకరిని ప్రేమించిన వ్యక్తిని నీవు ప్రేమించి వారిని వేరు చేయకు. అంటే, 'నీవు బాధపడు గాని యితరులను బాధించకు' అన్నాను. అతను నన్ను వేరేగా భావిస్తున్నాడు.

★ తెలివైన వాడే — తమ స్నేహితుడై వుండి యిట్టే నగ్న సత్యం తెలుసు కున్నాడు!

కె. బి. — తిరువూరు

సమాధానాలు చదువుతున్నంతసేపు మీతో పోట్లాడినట్లుంటుంది. వాటివల్ల బాధపడుతూ వుంటాను. మీ ఎడ్రసు చెప్పండి?

★ మై గాడ్. కొంపకొచ్చి పోట్లాడుతారా?! పోట్లాట — గుడ్ ఫర్‌ది బుర్ర. బ్రెయిన్ సెల్సుని కాస్త ఏక్టివేట్ చేస్తుంది !

జి. వి. ఆర్. — కాకినాడ

ఆస్తి లేదంటూనే — మీరు నాస్తికులా అంటే కాదంటూవుంటారు. దీని భావమేమి - తిరుమలేశ ?

★ ఇలాంటి నేలబారు విషయ సేకరణకి తిరుమలేశుని సాక్ష్యం కావాలా వెంకటేశా ! వినలేదా ? తృప్తి అన్నది పేదవాడిని గొప్పవాడిని చేస్తుంది. అసంతృప్తి అన్నది గొప్పవాడినే నిరుపేదను చేస్తుంది. అంచేత తిన తిండీ, కట్ట బట్టా, కాస్త బుర్రలో గుంజూ వుండగా ఆస్తి లేదనుకోడం తప్పు కదూ ? !

ఎమ్. వి. — ఏలూరు

భర్తను అనుమానాలతో చూసి, లేనిపోని అపోహలతో మనసు పాడుచేసుకొనే ఆడవారికి మీరిచ్చే సలహా ?

★ మగవారు అటువంటి అపోహలకి తావివ్వక నడచుకోమనే నా సలహా !

సంపూర్ణ సూర్యగ్రహణం చూశారా ?

★ చూశాను. నీళ్ళలో నల్ల కళ్ళద్దాలతో, ఫిల్మ్ నెగెటివ్‌తో + ఉట్టి కళ్ళతో — రవ్వచెక్కలాగా కన్పించాడు సూర్యుడు. ఆ పరమాద్భుతం అరక్షణమేనా చూడాలని — చూశాను. ప్రస్తుతం దాకా — కళ్ళకి ఎప్పుడూ వుండే రోగాలేగాని - కొత్తవేం రాలేదు. (యింకా !!) (బాబూ! యింకా అంటే యింతదాకాననిగాని ఇందిరా కాంగ్రెసని కాదు ! —)

మురళి లాక్కొని చూసాడు. దానిని ముద్దు పెట్టుకొని నాకేసి తిరిగాడు. నన్ను గట్టిగా కావలించుకొని నా నుదురు చుంబించాడు. తర్వాత నా పాదాలమీద పడి ముద్దు పెట్టుకొని, కన్నీటితో నా పాదాలు తడుపుతూ గొణగసాగాడు.

"నిజంగా నా మురళి నాకు యిచ్చేస్తున్నావా? ఎంత మంచివాడివి ? చూసావా... ఎన్ని వేణువులు తయారుచేసానో ! ఒక్కటీ దీనిలా పలకదే ! నెల రోజులుగా నాకు, నా పశువులకు, చివరికి ఈ చెట్లకూ మతే లేదనుకో... నా మురళి నిజంగా తెచ్చేసావా ? నీలాంటి ఉదారులుంటారా ! నీకెలా కృతజ్ఞతలు తెలపను ?" అంటూ చటుక్కున లేచి, మురళి వాయించడం ప్రారంభించాడు.

లోకం స్తంభించింది కాలం ఆగిపోయింది. పశువులు పరవశంగా అతనికేసే చూస్తున్నాయి. వృక్షాలు తలలూపుతూ, చల్లగాలిని అందిస్తున్నాయి. నెడుంజెళియన్ నా చేతిని నలిపేస్తూ గుడ్లప్పగించి అతన్నే చూస్తున్నాడు.

శ్రీకృష్ణుడు, గోపికలూ, బృందావనం వరసగా మా కళ్ళముందు కనిపించాయి. ఎంత

దొంగలకు దొరకనిది

అదృష్టముంటేనోగదా, యిలాటి కళను ఆస్వాదించే భాగ్యం కలిగేది !

వేణుగానం ఆపి అతను, 'చాలా వేళయినట్లుందే ! దొరికిందికదాని అదేపనిగా ఊదేశాను. గొడ్లను యిళ్ళకు చేర్చాలి. ఉండనా?' అని అన్నాడు.

అప్పుడు గ్రహించాం ఆకలి అవుతూండటం, చీకటి పడటం !

ఒక మూర్ఖుడు తన మూఢనమ్మకంతో సాధనచేసి ఎటువంటి కళాకారుడయ్యాడు !!

అంత చీకట్లోనూ అతని కళ్ళలోని మెరుపులు మమ్మల్ని ఉత్తేజితుల్ని చేసాయి.

అతను గొడ్లను యింటికి మరల్చాడు.

"ఆ మహానుభావుణ్ణి పోనీయవద్దు. ఆపండి! మనతో తీసుకువెడదాం" అంటూ అతనికేసి కదలబోయాడు నెడుంజెళియన్.

"అతను రాడు ! పద ! మనం మాత్రమే అదృష్టవంతులం" అంటూ అతన్ని కారు దగ్గరకి తీసుకొచ్చాను.


"ఈ అందమైన అడవిలో, మరో మనోహరమైన పువ్వు పూసింది. దీని సౌకుమార్యం ఎవరు చూడగలరు ? ఎవరానందించగలరు ?" కవిత్వంలో పడ్డాడు మా సంగీత దర్శకుడు !

"ఆ సంగతి ఆ పూవుకు తెలియదు. అది ఎవరికోసమూ పుష్పించలేదు. పుష్పించడం మాత్రం దాని సహజలక్షణం" అంటూ కారు స్టార్టు చేసాను.

అంకితం

అందరికీ అందుబాటులో వున్న ఉద్యాన వనంలోనే పుష్పించి, తన సొగసుతోను, సువాసనతోను, తెలుగు గుండెలను పరవశం చేసిన పూవు కృష్ణశాస్త్రిగారు. ఆయనకే యిది అంకితం.

— సత్యం



ఎక్కువ పొదుపు మరియు తెలుపు కావాలంటే
సబ్బుల మాట మరవండి, తెండి
సూపర్ 777 డిటర్జెంట్ బార్
* సబ్బుకంటే $1\frac{1}{2}$ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది, ఎక్కువ పొదుపునిచ్చునది!
* ఆప్టికల్ వైటనర్ తో కూడినది!!
ప్రపంచపు నం.1
డిటర్జెంట్
ఉతికే బార్
సూపర్ 777
మురికికి ముప్పు
మెరుపుల
తెలుపు
SWASTIK
SUPER 777
detergent washing bar
Shilpi DM 13A/80 Tel

పాపం! పసివాడు!

(18వ పేజీ తరువాయి)

వెళ్ళాలి" అన్నాడు. ఈసారి ఆ కంఠంలో కరుకుదనం కత్తులు నూరింది.

డోరు తీసుకుని దూకేసాము. అతని కారు ప్యారడైజ్ వైపు దూసుకు పోయింది.

'అమ్మయ్య' అనుకున్నాను. కర్చీఫ్ తీసుకుని ముఖమంతా గట్టిగా తుడుచుకున్నాను.

'వీడి కంటే రౌడీలు యెవరుంటారు' అనుకున్నాను. అష్టకష్టాలు పడి బస్ స్టాండు చేరుకుని, ఇల్లు చేరాను. నేనొచ్చాక అయిదు నిముషాలకు నా వాళ్ళు వచ్చారు.

"ఒరేయ్ మిత్రద్రోహీ! కారు దొరకగానే కన్నూ మిన్నూ కానవ్వటా..." కాశ్యప అరిచాడు.

"నీ తలపండు నూనె లేక నుష్కి నుసిగా వెంట్రుకలు రాలి బోడిగుండుకాను. మేమెంత అవస్థ పడ్డామని..." అన్నాడు అజిత్.

వాళ్ళను చూస్తూ ఉండిపోయాను. నా అనుభవం చెప్పనా, వద్దా అని. అమ్మో! చెబితే ఇంకేమయినా ఉందా! వారద వంతి సంభావనలు. నిమిషంలో ఇంకా మిర్చి, మసాలా చేర్చి కాలేజిలో బ్రతుకనివ్వరు.

"మా స్నేహితులు వస్తున్నారని చెప్పరుటోయ్."

"కారు అరిగి పోతుందనటానికి అది నీది కాదు." అన్నారు.

"నాది కాదు కాబట్టే ఇవ్వటంలేదు. నాకిచ్చిందే గొప్పంటే మధ్య మీ గోల ఏమిటి?" అన్నాను.

"ఒరేయ్ మిత్రమా...దోస్త్...ఫ్రెండ్! మనను ఏమనుకున్నామురా?" అజిత్ విలపించాడు.

"పాపమయినా, పుణ్యమయినా అందరం పంచుకోవాలని." కాశ్యప పూర్తి చేసాడు.

"అయితే నా కాళ్ళ నొప్పులు పంచుకోండి. ఆ తాగుబోతువాడు వన్నెక్కించుకుని, దారిలో దింపేశాడురా" అన్నాను అంతా చెప్పకుండా.

"అమ్మ! అయిందీ. నాకు బస్సు దొరకలేదన్న దిగులు కంటే, నీకు కార్లో లిఫ్టు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. —సం.

కొరికిందన్న బాధ తీవ్రంగా ఉండేదిరా. ఐ యామ్ హేపీ" అన్నాడు అజిత్.

ఆరోజు మరి కాసేపు మాట్లాడుకుని విడిపోయాము. మర్నాడు ఉదయం లేస్తూనే మొదటిసారిగా మంగలిషాపుకెళ్ళాను. నా తలనుండి ఒత్తుగా రాలి పడిన వెంట్రుకల తీసి హాయిగా రెండు అంగుళాలు కట్చేశా

"ఇంకా ట్రిమ్‌గా చేయి" అన్నాను.

"ఏదయినా ఇంటర్వ్యూకు వెడుతున్నారా!" షాప్ అతను అడిగాడు. అతను మెట్రిక్ తప్పినవాడు.. 'పెద్ద పోజు' అనుకున్నాను.

అందమైన పువ్వుల చొక్కాలు, గళ్ళ చొక్కాలు తీసి దాచేశాను. ప్లేన్‌వి. పొడుగు చేతుల చొక్కాలు వేసుకున్నాను.

"ఏమిట్రా ఈ అవతారం..." మా వాళ్ళంతా నిలదీసి మరీ అడిగారు.

"ఏం లేదని కొట్టి పారేశాను."

ఒంటరిగా ఉన్నప్పుడు. ఆ నాటి కారు సంగతి గుర్తుకు వచ్చేది. 'ఎవడో భగ్నజీవి, జీవితంలో దెబ్బతిని ఉంటాడు. పెళ్ళాం లేచిపోయిందో, లేక హిడింబిలా ఉంటుందో' అనుకున్నాను.

అనుకోకుండా ఆదివారం ఉదయం అమ్మ, నాన్న దిగారు.

"ఏమిటి నాన్నా!" కంగారుగా అడిగాను, తాత, ఆరోగ్యం ఎలా ఉందోనని.

పాపం! పసివాడు!

"ఏం లేదురా! మా స్నేహితుని కూతురి పెళ్ళి. తమ్ముని ఊరి, మరీ వ్రాశాడు. ఆదివారం కదా, వచ్చాం రా" అన్నారు.

"దేనికెందుకు నాన్నా!" అన్నాను బిడియంగా.

"ఆ బిడియమే వద్దంటాను. అందుకయినా నువ్వు పెళ్ళిలో తిరగాలి" శాసించింది అమ్మ.

తప్పదని నీలం ప్యాంటు, లైట్ నీలం చొక్కా వేసుకున్నాను. అమ్మ ఎగా దిగా చూసింది.

"నీ షర్ట్లన్నీ ఏమయ్యాయిరా?"

"వాడు పెరుగుతున్నాడు. వాడిష్టం మెచ్చిన చొక్కాయి వేసుకోనియ్యి." అన్నారు నాన్న 'ఆపత్ బాంధవా, అనాథ రక్షకా'! అని నాన్న కాళ్ళపై పడాలనిపించిందా క్షణంలో

పువ్వుల చొక్కాలు యెందుకు మానివేశానో చెప్పినా అర్థం కాదు అమ్మకి. పెళ్ళి వారిలో చేరాము

అప్పటికే కన్యాదానం ప్రారంభించారులా ఉంది. ఒక అందమైన అమ్మాయి మమ్మల్ని ఆహ్వానించింది. వెళ్ళి కూర్చున్నాము.

నేను పెళ్ళి తతంగం కాక దిక్కులు చూస్తున్నాను. ఇంతలో పెద్దగా నవ్వులు వినిపిస్తే అటు తిరిగాను.

మా నాన్న, మరొకతను ఒకరిని ఒకరు కౌగిలించుకుని మురిసి పోతున్నారు

"ఏడిరా నీ సుపుత్రుడు? వాడ్ని రెండేళ్ళ వాడు చూశాను" అన్నాడాయన.

"రాజా ఇడిగో అంకుల్ రామచంద్రమూర్తి..." నన్ను పరిచయం చేశారు నాన్నారు.

"నమస్తే..." చేతులు దగ్గరకు చేరాయి కాని, నోటో నుండి మాట రాలేదు. అతన్నే చూస్తూ నిల్చున్నాను

"అంకుల్ పెద్దమ్మాయి పెళ్ళి కూతురు. పెద్దాఫీసరు..." వివరాలు చెప్పాడు నాన్న.

అతను నన్ను గుర్తించలేదేమో! నవ్వు నవ్వి వెళ్ళిపోయాడు. నాకు మతిపోయింది. మనిషిని పోలిన మనుషులుంటారేమో... ఏమో... అనుకుంటుండగానే భోజనాలకు పిలుపు వచ్చింది.

భోజనాలు అయ్యాయి. నాన్న వెళ్తానని మరోసారి అతన్ని కౌగలించుకున్నాడు.


"మా పెద్దాడు డ్రాప్ చేస్తాడు" అన్నాడాయన కారు దగ్గరకొచ్చి ఉలిక్కిపడ్డాను అదే కారు. నాకు గమ్మత్తుగా అనిపించింది. నాకంటే పెద్ద పిల్లలున్న వ్యక్తికిదేం బుద్ధి. నేను అతని భార్యను చూశాను, చాలా అందగత్తె ఆవిడ. మరి అతనికిదేం జబ్బు!

గదికి రాగానే అమ్మ, నాన్న వెళ్ళిపోయారు. నా అనుభవం దాచుకోలేక పోయాను. స్నేహితులకు చెప్పాను

"ఉత్త పశువురా, అతను అంత పెద్ద ఆఫీసరు! అందమైన భార్య, పిల్లలు. ఇదేం బుద్ధి." అన్నాను కసిగా.

"ఒరేయ్! పశువును అంతలా తీసి పారేయ్యకురా. దానికి అన్ని వేళలా వాంఛలు కలుగవు..." మా అందర్లోకి కాస్త పెద్దవాడయిన కాశ్యప్ అన్నాడు.

"అయ్యో పాపం! పసివాడు!" అజిత్ టీజింగ్‌గా నా బుగ్గలు నిమిరాడు. ఇప్పుడు వాళ్ళకో ఆయుధం దొరికింది. వాళ్ళు నా వెనకపోతే 'పాపం! పసివాడు!' అంటూ ఈ విషయం అందరికీ చెబుతూనుంటారు. కానీ నాకు ప్రశ్నలా మిగిలిన వ్యక్తి రామచంద్రమూర్తి! ఆయనకేం వ్యసనం!!



అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత



ఇతర అన్ని డిటర్జెంట్ బార్‌లకంటే ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు/ సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు స్వస్తిక్ డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

దేవుని సహాయం

ధర్మపథం

ఒక మహా భక్తుడు నిరవధికంగా భగవంతుణ్ణి ధ్యానం చేస్తూ, కొంతకాలానికి ఆయనను ప్రత్యక్షం చేసుకున్నాడు. ఆ భక్తుడు, తనకు ప్రత్యక్షమైన భగవంతుణ్ణి చూసి పరమానంద భరితుడై "దేవా! నీవే నాకు దిక్కు. నాకు రక్షణ... నన్ను ఎప్పుడూ విడువకు" అని వేడుకున్నాడు. దానికి పరాత్పరుడు, "భయపడకు. నేనెప్పుడూ నీ వెనకనే ఉంటాను" అని అభయమిచ్చాడు. భక్తుడు ఎంతో తృప్తిపడి, తనకు దేవుని సహాయం ఉన్నందుకు చాలా సంతోషించాడు.

కొన్నాళ్ళు గడిచిపోయాయి. తన వెనుక ఎవరూ ఉన్నట్లు అలికిడి లేదు. అందువల్ల భగవంతుడు చెప్పినట్లు— అతడు తన వెనుక తనకు సహాయంగా ఉన్నాడో, లేదో అనే సందేహం ఆ భక్తుడికి కలిగింది. భగవంతుడు చెప్పిన మాటపైన నమ్మకం పోయింది. అందువల్ల అతడు, భగవంతుడు తన వెనుక ఉన్నాడో, లేదో చూడడానికి వెనుకకు తిరిగాడు. అతనికి ఎవ్వరూ కనబడలేదు. తన వెనకనే ఉంటానని చెప్పిన దేవుడు తన్ను మోసగించాడని భక్తుడికి తోచింది. "భగవంతుడే అబద్ధమాడితే ఇక మనం ఏమనగలం?" అని మనస్సులో అనుకున్నాడు. ఇలా అనుకుని నిస్పృహతో ఉన్న ఆ భక్తుడి యెదుట మళ్ళీ దేవుడు ప్రత్యక్షమయ్యాడు.

"దేవా! నా వెనకనే ఉంటానని వాగ్దానం చేసి నీవు నా వెనక ఉండక మోసగించావు" అన్నాడు.

"నువ్వు వెనకకు ఎందుకు తిరగవలసి వచ్చింది? నేను ఉన్నానో, లేదో అని సందేహం కలిగే గదా చూశావు" అన్నాడు దేవుడు.


భక్తుడు తల వంచుకున్నాడు.

"నేనేమి అన్నాను? నీ వెనక ఉంటానని గదా! నీవు వెనకకు తిరిగినప్పుడు— నేను నా మాట ప్రకారం నీకు వెనక్కి వెళ్ళి చేరాను. నీ ముందు ఉంటానని చెప్పలేదు" అన్నాడు దేవుడు.

"నాయనా! దేవుడు సత్యస్వరూపుడు. సత్యంగా ప్రవర్తించేవారి వెనక ఎప్పుడూ ఉంటాడు. ఆయనపై విశ్వాసం లేనివారికి కనబడడం దుర్లభం. దేవునిపై విశ్వాసం ఉన్నవారికి ఎలాంటి సందేహమూ ఉండకూడదు. సందిగ్ధమైన మనస్సు కలవారికి ప్రతి విషయంలోనూ సందేహం కలుగుతూనే ఉంటుంది. నీవిట్టి సందేహాలకు చోటివ్వక విశ్వాసంతో ఉండాలి. అలా లేనివాని జీవితం కలతలతోనే నిండి ఉంటుంది. ఈ విషయాన్ని బాగా తెలుసుకో" అని చెప్పి భగవంతుడు అంతర్హితుడైనాడు.

— బులుసు వేంకటరమణయ్య





ఎంత మొక్కు!

తమిళనాడు ఎన్నికలలో మళ్ళీ అన్నా డి. ఎం. కె. గెలవాలనీ, తిరిగి యం. జి. రామచంద్రన్ ముఖ్యమంత్రి అవ్వాలనీ, అలా అయితే తన చేతిని నరికి, ఆ రక్తంతో అభిషేకం చేస్తానని ధర్మపురికి చెందిన 20 ఏళ్ల పొన్నన్ అనే యువకుడు కాళికాదేవికి మొక్కుకున్నాడట. అతని కోర్కె ప్రకారం అన్నా డి. ఎం. కె. పదవిలోకి రావడం, ఎం. జి. ఆర్. ముఖ్యమంత్రి అవడం అయ్యాక నేరుగా కాళికాదేవి గుడికివెళ్ళి గర్భగుడిలోకి వెళ్ళి తన మొలలోంచి కత్తితీసి చప్పున కుడిచేత్తో ఎడం చేతిని నరికి కాళికాదేవి విగ్రహం మీద ఆ రక్తం పోసి అభిషేకంచేసి అలానే బయటకు వచ్చాడట. ఈ దృశ్యానికి హడలెత్తిన ఆడవాళ్లు మొర్రో మని అరుచుకుంటూ పారిపోయి,మళ్లా తిరిగివచ్చి ఆ భయంకర దృశ్యాన్ని భయపడుతూనేచూశారట.

శ్రీగ లాగితే...!

మద్రాసులో 42 ఏళ్ల రోహిణి అనే ఆవిడ 1975లో వైష్ణవకాలేజి ప్రొఫెసరు వీరరాఘవ అనే ఆయన భార్యను మోసంచేసి, మీ కుటుంబానికి పట్టిన పీడవదలుస్తాను. మీ 15 ఏళ్ల కూతురుకు పట్టిన జబ్బు వదలుస్తాను. వీటన్నిటికి పూజలు చేయాలి. ఈవిషయం ఎవరికి చెప్పకూడదు. చివరికి నీ భర్తకు కూడా తెలియరాదు అని నమ్మించి, నాటినుంచి మొన్నటివరకూ సుమారు 27 వేల రూపాయల నగదు, 32 కాసుల బంగారమూ దఫదఫాలుగా గ్రహించిందట. ఆ ప్రొఫెసరు భార్య సుశీల ఈ విషయాన్ని యిన్నేళ్లుగా అతి రహస్యంగా ఉంచినా, ఇంట్లో బంగారు నగలు ఏమి మాయమవుతున్నా యేమి అని ఆమెభర్త గాఢనుమానించి, తన కొడుక్కి చెప్పేసరికి తాయన ఈ దొంగతనం కదిపారట/ పోలీసులు రోహిణిని అరెస్టు చేశారు— మరి దబ్బా వగలో!



దర్శకబ్రహ్మ!

"దిగేవ్స్" అనే ఒక ఆంగ్ల సినిమాలో ఒక ఆటను చూస్తున్న కొన్నివేల ప్రజలు షూటింగుకు కావల్సి వచ్చారట. అన్నివేల ప్రజలను పెట్టక పోతే ఆ సీను రక్తికట్టదనీ, కనీసం అరవైవేల మందినైనా ఆ ఒక్కసీనుకు కావాలనీ డైరెక్టరు అన్నారట. అంతమందిని తేవడం ఒక కష్టం. తెచ్చాక వాళ్లను తయారుచేసి సమంగాకూర్చో పెట్టడం, సీనుతియ్యడం కష్టాతికష్టం. అలాగా వాళ్లకోర్కెలు, తిండితిప్పలూ అన్నీ తీర్చడం భరించలేని కష్టమని ఎంచిన ప్రొడ్యూసరుగారి వ్యూహమేరకు యాభైయ్యైదు వేలమందిమనుష్యులకు బదులుగా ప్లాస్టిక్ బొమ్మలు కూర్చోబెట్టి, అక్కడక్కడ మనుష్యులనుపెట్టి అంతా మనుష్యులే అనే భ్రమ కలిగేలా ఆ సీను లాగించి పారేశాడట డైరెక్టరు— మీరేమన్నాయినా చెప్పండి. సినిమా డైరెక్టర్లు పరబ్రహ్మలుస్మండీ!

బొంబా...!

డామ్‌మోరిస్ అనే ప్రఖ్యాత రచయిత బొంబాయి నగరాన్ని గురించి వ్రాసిన ఓ పుస్తకాన్ని టైమ్స్ లైఫ్ పత్రిక ప్రచురించిందట. ఈ పుస్తకంలో బొంబాయి నగరాన్ని, వాతావరణాన్ని, జీవితాన్ని, జీవితగమనాన్ని డామ్‌మోరిస్ చాలా దారుణంగా వివరించారట. ఇంకా మరింతరాయాల్సి ఉన్నది అన్నారటాయన. పుస్తకం వెలువడిన తరువాత, ఈ పుస్తకం రాసినందుకు ఆయనకు బొంబేలో బాలర్న పారితోషికమా!

తెలియని మేలు!

కొరియాకు చెందిన సియోల్ నగరంలోని ఓ మేడలోని పదమూడో అంతస్తు పైనుంచి ఒక రెండేళ్లపిల్ల కాలుజారి పడిపోయిందట. రోడ్డుమీద నిలబడిన ఒకావిడ పిల్లపడుతూండడం చూసి, ఎగిరి గంతేసి, అతిలాఘవంగా ఆ పసికూన నేల మీద పడకుండా పట్టేసుకుని ఏ తల్లి కన్నపిల్లనో తాను రక్షించానని సంబరపడి, ఆ పిల్లకేసి చూసి కొయ్యబారి పోయిందట. కారణం, తాను రక్షించింది మరి తన కూతుర్నేనట.

లాభనష్టాలు!

భారతదేశం దేశం మొత్తం మీద 142 కర్మాగారాలల సుమారు 15 వేలకోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టిందట. వీటిలో 61 కర్మాగారాలు సుమారు 376 కోట్ల రూపాయల నష్టాన్ని సంపాదించి, ఖర్చాయితూ మిగతా 81 కర్మాగారాలు చేరి ఎంత విపరీతమైనా లాభాల నార్జించినా, నం... లాభం బిల్లకూడ దీసిందన్న సామెతేగా... అవునా సామీ అంతే!!

లింకన్ దెయ్యం!

దెయ్యంలేదు, భూతంలేదు, పిశాచ అంత కన్నాలేదు. సైన్సు నమ్మదు. పెద్దవారుఒప్పరు. కానీ అబ్రహాం లింకను దయ్యమై అమెరికా వాషింగ్టన్ వైట్‌హౌస్ మీద యింకా గిరిగిరా తిరుగుతున్నాడనీ, తాము కళ్లారా చూశామని మాజీ అమెరికా జనాధిపతులు ఐసన్‌హోవర్, జాన్సన్ అంటున్నారట, మరి అంతపెద్ద వాళ్లంటే నమ్మక పోదామేలా!

తీగెల దొంగలు!

గూడూరు తంతి తపాలాశాఖకు సంబంధించిన అధ్యాపకనియం తీగెలుఎత్తుకు పోయిన కారణంగా రమణయ్య, పుణ్యకోటి, వేలాయుధం అనే ముగ్గురిని అరెస్టుచేసి వారివద్ద నుంచి తొమ్మిదివేల రూపాయల తీగెలు లాక్కుని, వారిని జైల్లో తోశారట పోలీసులు.

వారఫలం

4-7-1980 శుక్రవారం మొదలు 10-7-1980 గురువారం వరకు

మేషం :— గ్రహ మార్పు మీకు వ్యాపార, వ్యవహార, వృత్తి, ఉద్యోగ రంగాలలో అభివృద్ధిని కల్గించనున్నది. ప్రశాంతమయిన వాతావరణం ఏర్పడగల వారం. ఆరోగ్యం బాగుండగల వారం. చాలా మందికి, నూతనంగా క్రీడారంగంలో విశేషంగా అవకాశాలు లభించగలవు. స్త్రీలకు : ఉద్యోగ లాభం. ఆదాయం గలదు.

వృషభం :— ఏ వృత్తిని చేబట్టినవారైనా అధిక లాభాన్ని పొందగలరు. చాలామందికి కళారంగ ఖ్యాతి లభింపగలదు. రచనా వ్యాసంగం ఫలింపగలదు. విలువగల వస్తు వాహనముల చాలామంది సేకరించుటకు అవకాశమున్నది. దూర బంధువులు ఇల్లు చేరగలరు. స్త్రీలకు : సదవకాశాలు లభించగలవు. వయసు వచ్చిన వారికి, కళ్యాణ ప్రసక్తి ఉండగలదు.

మిథునం :— మీకు రచనా విధానంలో అభిరుచి తెలిసవారైతే, క్రొత్త అవకాశాలు లభించగలవు. మీకు అధిక లాభదాయకమయిన సన్నివేశాలుండగలవు. కళాప్రీతి అతిశయింపగలదు. తద్వారా ద్రవ్యాదాయమున్నది క్రయ విక్రయములందు లాభం, ఉద్యోగమందు హాయి, క్రీడా రంగమందు విశిష్టత లభింపనున్నది. స్త్రీలకు: ఆరోగ్య భాగ్యానికి తోడు, ద్రవ్యాదాయం, వృత్తిలో పెంపు గల వారం.

కర్కాటకం —మీ మేలు కోరేవారెవరో గమనించండి. సంతానాన్ని గుర్చిన సంతోషం, వారు పరీక్షలందు ఉత్తీర్ణులైనారన ఆనందం, కొందరకు ఉద్యోగ లాభం కాడటంతో పట్టరాని సంతోషం లభించగలదు మీరు చేసే చట్టా వ్యాపారం మంచి ఫలితాన్నివ్వగలదు. స్త్రీలకు: గృహకార్యాచరణమున తీరిక లేకపోవుట. ధనాదాయముండుట గమనించదగిన విషయం.

సింహం — విధి విరామం లేకుండా శ్రమింపవలసి వస్తుంది. వ్యాపారంలో అధిక లాభాపేక్ష కలుగుతుంది. అధికారులవలన బెడద రాకుండా చూచుకోండి. ఆరోగ్య లోపం కనిపించగలదు. ఆలోచనలలో లోపముండదు. మీ ఆలోచనలు ఫలింప నున్నవి. మీ విలువగల వస్తువులు పోతాయేమో! జాగ్రత్త! స్త్రీలకు: క్రీడారంగానుభవం గల వారికి సదవకాశాలుండగలవు. ఉద్యోగంలో అభివృద్ధి కని పిస్తుంది.

కన్య :— గృహంలో ఇబ్బందులు తల యెత్తగలవు. పోయినవస్తువులు దొరుకగలవు. వ్యాపార లాభమున్నది. క్రొత్త వస్తువులు కొనుగోలుచేయగలరు. ఉన్నత విద్యార్జనకు ప్రయత్నం చేసే వారికి అవకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు: అన్ని రంగాలలో అనుకూలత సంభవించుటేగాక, ఆదాయం కూడా గలదు.

తుల :— ప్రత్యక్షంగా మీకు అపకారం ఏదీ జరగదు గాని, మానసికంగా అంత బాగుండే వారం గాదు. మీ వ్యాపారంలో లోపముండదు. గాని, లాభార్జనాపేక్ష తగదు. మీకు క్రీడా రంగంలో అనుభవముంటే నూతనావకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు పెద్ద ఉద్యోగాలలోని వారికి క్రొత్తగాకొన్ని అవకాశాల, ద్రవ్యాదాయం కూడా సంభవమయ్యే వారం

వృశ్చికం ఆరోగ్య లోపం కనిపిస్తుంది. ప్రయత్నించిన కార్యాలలో అనుకూలత గలదు. ఎంత వచ్చినా ఖర్చులకు చాలుట లేదనే ఆవేదన ఏర్పడుతుంది. రాబడిలో ఏమాత్రం లోపం లేదు. విలాస వస్తు సేకరణకు నూతన వ్యాపారానుకూలతకు అనువయిన వారం గృహాలంకరణకై ధనం వ్యయించగలరు. స్త్రీలకు పట్టుదలతో కార్యాచరణ గావించటం ఉద్యోగంలో అనుకూలత సంభవించుటకు గ్రహ సంపద గల వారం.


ధనుస్సు :—ప్రతి విషయంలో చొరవ తీసికొన ప్రయత్నిసారు. సంఘసేవ చేయాలనీ పేరు తెచ్చుకోవాలనీ ప్రయత్నిస్తారు. ముఖ్య విషయ పరిష్కారానికి గాని, కోర్టు వ్యవహారాలలో అనుకూలతకు గాని, ఈవారం ఏ విధంగా సత్ఫలిత మివ్వదు. ఎగట నేర్పరితనంతో సాధారణ విషయాలలో విజయం సాధింపగలరు. స్త్రీలకు: అన్ని రంగాలలో ఫలితం సామాన్యమే.

మకరం :— మాట మంచితనంతో అనేకపనులు సాధించుకొంటారు ముఖ్య విషయాలలో పరిష్కారం కుదురుతుంది. ఉదయంలో లోపముండదు. మితిమీరిన ఖర్చులుండగలవు. మిత్రసహాయమున్నది. చాలామందికి క్రీడారంగ విశేషత మూలాన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు గృహ కార్యభారం, సంతానాన్ని గూర్చిన చింతన, స్వల్పాదాయం గల వారం.

కుంభం :— మీ వ్యాపారం బాగా సాగుతుంది. మీకు రావలసిన సైకం అందగలదు. కొంతలో కొంత ఋణం కూడా తగ్గించుకొనే ప్రయత్నములుండగలవు. చిత్రరంగ వ్యాపారంలో మీకు లాభించగల వారం. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులు బాగుండగలవు. పెద్దల ఆదరణ, అభిమానం, సభా గౌరవం సంభవమయ్యే వారం.

మీనం :— ద్రవ్యాదాయం గలదు. అన్ని విధాలా అనుకూల వారం. ఆరోగ్యం బాగుండగల వారం. ఉత్తమ ఫలం అందించగల వారం. వ్యాపార లాభం ఉన్నవారం. విలాస వస్తుసేకరణకు అనుకూల వారం. స్త్రీలకు : ఉద్యోగంలో చాలా మందికి, ప్రమోషన్ ఆశింపదగిన వారం. ఇంటి పనులలో సతమతం కావలసి ఉన్నది. ఆరోగ్య లోపం లేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి.



విషవృక్షం

డాక్టర్ ఓ. శ్రీనివాసరావు

మాచర్ల కాలేజీలో వెళ్ళి చేరమంటూ వచ్చాయి ఆర్డర్స్. పేరు వినగానే అది అడవి ప్రాంతమని, ఎండలు భయంకరంగా ఉంటాయని భయపెట్టారు స్నేహితులు. పాములు, తేళ్ళు చీమల్లాగా తిరుగుతుంటాయని చెప్పారు ఒక తెలుగుమాష్టారు శ్రీనాధుడి పద్యాలు గుర్తుతెచ్చుకుంటూ. ఏది ఎలా ఉన్నా రాక రాక వచ్చిన ఉద్యోగం, చేరక తప్పదు.

[illegible] భయం భయంగా మాచర్ల చేరాను. క్రమంగా భయం కాస్త పోయి ఆ ఊరమీద అభిమానం పెరిగింది. దీనికి కారణం తోటి లెక్చరర్స్, వాళ్ళ కలుపుగోలుతనం. వాళ్ళలో గోపాలరావు, ప్రకాశరావు, ప్రసాదరావుగార్లు ముఖ్యులు. మొదటి ఇద్దరు నాకన్నా నాలుగయిదేళ్ళు పెద్ద. నవ్వుతూ, నవ్విస్తూ ఉండేవారు.

ప్రసాదరావుగారు పూర్తిగా విరుద్ధం. వయస్సు నలభై అయిదు వరకు ఉంటుంది. చాలా గంభీరమైన మనిషి. నాకు మొదటి పరిచయంలోనే గౌరవ భావం కలిగింది. ఆయన్ని మాష్టారు అని పిలుస్తుండేవాడిని. ఆయన జీవితంలో అనేక అనుభవాలు సంపాదించినవ్యక్తి. ఆయనకు తెలియని విషయం లేదు. ఆయన మాట్లాడలేని టాపిక్ లేదు. ఉద్యోగ ధర్మానికి వస్తే... చాలా స్ట్రిక్ట్. ముక్కుకి సూటిగా పొయ్యేరకం. తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడే వ్యక్తి. అందుకే ఎక్కడా ఇముడలేక పోయారు. ఆంధ్రదేశమంతా తిప్పి పనిష్మెంట్‌గా మాచర్ల వేశారట. కాని ఆయన ముఖంలోకాని, మాటల్లోకాని ఆ బాధ ఎప్పుడూ కనిపించేది కాదు. జీవితంలో ఆయన దగ్గర మంచి నేర్చుకో వల్సింది ఎంతో ఉన్నది. అందుకే మా ఇద్దరిలో నేనెప్పుడూ శ్రోతనే.

మా స్నేహం గురించి వెక్కిరించిన స్టాఫ్ మెంబర్స్ లేకపోలేదు. కాని నేను మాత్రం అది వరంగా భావించేవాడిని.

* * *

ప్రతి సంవత్సరం వచ్చినట్టే ఆ సంవత్సరమూ వచ్చాయి పరీక్షలు. నేను, మాష్టారు ఒకే రూములో ఇన్విజిలేటర్స్‌గా ఉన్నాం.

"ఆ ప్రెసిడెంట్‌గారబ్బాయి మురళీధర్ ఎటువంటివాడు?"— మాష్టారు అంత సడన్‌గా ఎందుకు అడిగారో అర్థం కాలేదు. మురళీధర్ ఓ మూల కూర్చుని పరీక్ష వ్రాస్తున్నాడు. నేను వాళ్ళ క్లాసుకి జువాలజీ చెప్పేవాడిని.

"ఆఁ... ఫరవాలేదు" అన్నాను.

"అదికాదు, ఎలా చదువుతాడు అని."

"చదువా... లాభం లేదండి. మొన్న ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కులు వేయించమని, వెయ్యి రూపాయిలు ఇస్తామని కబురు చేసాడు ఆ ప్రెసిడెంట్‌గారు."

"ఒప్పుకున్నావా" అదుర్దాగా అడిగారు.

"లేదు— కాని [illegible] మార్కులు గుప్పించారు."

ఓ నిట్టూర్పు విడిచారు మాష్టారు.

మధ్యలో నేనలా కాంటీన్‌కి వెళ్ళొచ్చేసరికి మాష్టారు మురళీధర్‌ని కాపీ పట్టుకుని బయటకు పొమ్మంటున్నారు. వాడేమో ససేమిరా వెళ్ళనంటున్నాడు. ఇలా అరగంట వాదన తరువాత మాష్టారివైపు తీక్షణంగా చూస్తూ వెళ్ళిపోయాడు.

మాష్టారు రిస్క్ తీసుకుంటున్నారేమో అనిపించింది. అదే విషయం ఆయనతో అంటే ఒక నవ్వు నవ్వారు. 'నాకు చెప్తున్నావా' అన్నట్లుంది ఆ నవ్వు.

సాయంకాలానికల్లా కాలేజీ అంతా మాష్టారు గురించే అనుకుంటున్నారు కొరివితో తల గోకాడని, ప్రిన్సిపాల్ కంగారు పడుతున్నాడు. ఆ దెబ్బతో ట్రాన్స్‌ఫర్ ఖాయం అనుకుంటున్నారు స్టాఫ్ మెంబర్స్. 'అయితే ఈ పీడ వదులుతుందన్నమాట' అనుకుంటున్నారు కొంతమంది విద్యార్థులు.

మురళీధర్ వాళ్ళు మాష్టారిని కొట్టాలని చూస్తున్నారని మరో విద్యార్థి కథనం.

'మంచిపనిచేశాడు' అని ఒక్కరూ అనలేకపోవటం బాధ వేసింది.

సాయంత్రం మాష్టారి ఇంటికి వెళ్ళేసరికి ఏదో పుస్తకం చదువుతూ పడుకుని ఉన్నారు. ఆయనకి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం ఆశ్చర్యం వేసింది.

"మిమ్మల్ని ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ప్రెసిడెంట్ శపథం చేసాడట" అన్నాను.

"అమ్మాయ్ కాఫీ పట్రా" ఇంట్లోకి కేకేసి "నా సర్వీసులో ఇంతవరకు చూడనివి మరో నాలుగు జిల్లాలున్నాయి. ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ అయితే అవి చూసే అవకాశం దొరుకుతుందోయ్. ఎవరో ఏదో చేస్తారని మనం మన నియమాలు, సిద్ధాంతాలని ఎలా వదులుకుంటాం. ఆ సీటు కోసమే నువ్వు ప్రాక్టికల్స్‌లో మురళీధర్‌కి మార్కులు ఏంచేత వెయ్యలేక పోయావు. అంతేనోయ్, ఉపాధ్యాయ వృత్తే అలాంటిది. ఆ కుర్చీలో కూర్చుంటే వరికి తన, మన మరచిపోతాం. అలా చెయ్యలేని వాడు ఈ ఉద్యోగానికి అనర్హుడు. అలాంటి అనర్హులు మరే ఇతర ఉద్యోగాలకు పనికిరాక ఈ ఉద్యోగానికి రాబట్టే మన విద్యావ్యవస్థ ఇలా ఏడ్చింది. దీన్ని బాగు చెయ్యాలంటే నీలాంటి యువకులు ఎం అవసరమోయ్! మన ఒక్కళ్ళ వల్ల ఏమవుతుంది అని ఎవరికి వారు అనుకుంటే ఎలా?

ప్రతివాడు విద్యకు అర్హుడే అనే ఈ ప్రభుత్వం గుడ్డి వాదనే దీనికి కొంతవరకు కారణమోయ్. విద్యాలయాలను కులమత సంఘాలుగా చేసారు. ఇవి ఇక విద్యాదానానికి పనికి రావోయ్. మన జాతిపిత వేటినైతే, తొలగించాలని ప్రయత్నించారో ఆ కులమత తత్వాలని ఏదో ఒక రూపంలో ప్రోత్సహించారు మన రాజకీయ నాయకులు. ఒకరిపై ఒకరికి కక్ష, ద్వేషం పెంచారు. ఈ వర్గ పోరాటాలను స్వప్రయోజనాలకు వాడుకుంటూ తమ పదవుల్లో కొనసాగారు. ప్రజలను ఆ మత్తుమందు నుంచి తేరుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. దీన్ని ఆసరాగా తీసుకుని పెట్టుబడి దారులంతా ఏకమై మరింత స్వైర విహారం చేసి దేశం ఆర్థికంగా ముందుకు పోకుండా చేసారు"-నేటి వ్యవస్థమీద ఉన్న కసిఅంతా వెళ్ళగక్కారు. ఆయన ఆవేశంచూస్తుంటే భయం వేసింది.

యూనివర్సిటీకి స్పాట్ వాల్యుయేషన్‌కి వెళుతూ విజయవాడ ప్లాట్ ఫాం మీద రైలుకోసం ఎదురుచూస్తున్నా. కొంచెం దూరంలో ఫిజిక్స్ హెడ్ నరసింహారావు గారు, ప్రెసిడెంట్ రామిరెడ్డిగారు నా వైపుగానే వస్తున్నారు.

"ఏం మాస్టారు! ఎక్కడి దాకా?" అని పలకరించాను.

"ఆ... వాల్తేరండీ.. రెడ్డిగారి కేసు పనందుకేను" హేడి హేడిగా మాట్లాడుతూ వెళ్ళిపోయాడు.

ట్రైన్ రాగానే కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కుతుండగా ఫిజిక్స్ హెడ్ రెడ్డిగారితో కలిసి ఫస్ట్‌క్లాస్ బోగీలోకి ఎక్కుతూ కనిపించాడు. 'రెడ్డిగారిదేదో పెద్ద పనేనన్నమాట' అనుకున్నా.

* * *

సాయంత్రం నేను, మాస్టారు చంద్ర వంక ఒడ్డుకి షికారు వెళ్ళి వస్తుండగా వెనకనుండి మురళీధర్ సైకిల్ మీద దూసుకు వచ్చి- "ఇదుగో పంతులూ... మా రిజల్ట్స్ వచ్చాయి. నాకు ఫస్ట్‌క్లాస్ వచ్చింది ఈ పేపరులో నా నంబర్ అండర్‌లైన్ చేసుంది

విషవృక్షం

గానుకో. కాపీ పట్టుకుని ఏమి సాధింగావ్?'' పేపర్ మాష్టారి ముఖాన కొట్టి భయంకరంగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.

ఈ హఠాత్ సంఘటన నాకు ఆశ్చర్యాన్ని, భయాన్ని కలిగించింది. నోట మాట రాలేదు. మాష్టారు మాత్రం చిద్విలాసంగా ఏమి జరగనట్టున్నారు. ఆయన ఓర్పుకి జోహారు!

ఈ సంఘటన ఆ రోజు యూనివర్సిటీలో నేను విన్న సంభాషణ గుర్తుతెచ్చింది.

ఆ రోజు ఏదో పనిమీద యూనివర్సిటీ రిజిష్ట్రార్ ఆఫీసుకి వెళ్ళినప్పుడు అక్కడ (కెమిస్ట్రీ, ఫిజిక్స్) హెడ్స్ ఓ ఉన్నతాధికారితో మాట్లాడుతున్నారు. ఆయనేమో 'ఇంత చిన్న విషయానికి మీరు రావాలా?.. ఎవరి ద్వారానో కబురంపిస్తే నేను చూసే వాడిని కదా' అని మొహమాటపడుతున్నాడు. బేరం మాత్రం పదివేలకు తగ్గదు అని ఎవరో చెప్పటం అందుకు వీళ్ళు గింగిరించటం గుర్తొచ్చింది డిగ్రీ అవకుండా మూడు నికి. ఫస్ట్ క్లాస్ తెప్పించటానికి ఖరీదు పదివేలన్నమాట... భారతదేశంలో ప్రతిభకు కొంత రేటుందని ఆ మధ్య ఎవరో పాశ్చాత్యుడు అన్నమాట నిజమనిపించింది.

ఈ సంగతంతా మాష్టారితో చెప్పి ''కక్కుర్తితో రాజకీయ నాయకులు మిడుగులొత్తే వాళ్ళున్నంతకాలం ఇలా ప్రతిపనీ అవుతుంది'' అన్నాడు.

వేసవి శలవల తర్వాత కాలేజి తెరిచే ముందే మాష్టారిని రాయచోటి ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఆర్డర్స్ వచ్చాయి. మాష్టారు వెళ్ళిపోతుంటే నాకు ఏడుపు వచ్చింది నాకు ట్రాన్స్‌ఫర్ వస్తే బాగుండనిపించింది.

నా ప్రయత్నమేం లేకుండానే పాలకొల్లు ట్రాన్స్‌ఫర్ అయింది.

మాష్టారు రాయచోటిలోనే ఉన్నారు.

మురళీధర్ వాల్తేరులో ఎమ్మెస్సీ చదువుతున్నట్టు ఎవరో చెపితే తెలిసింది.

మూడేళ్ళు గడిచాయి.

మాష్టారిని కందుకూరు ట్రాన్స్‌ఫర్ చేసారు.

మురళీధర్ గురించి పూరిగా మరచి పోయాననే చెప్పాలి.

కాలేజీ సాంస్కృతిక మహోత్సవాలు జరగబోతున్నాయి. ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ 'మురళీధర్' అని ఉంది ఆహ్వాన పత్రికలో.

ఆ మురళీధర్ గురుకొచ్చాడు. ఆ దుర్మార్గుడు వాడి తెలివితేటలకి సబ్ కలెక్టర్ పదవి కూడానా... ఎక్కడో బస్ డ్రైవర్‌గా తిరుగుతూ ఉంటాడనిపించింది. అంతే కాని వాడిని సబ్ కలెక్టర్ హోదాలో ఊహించుకోవటానికి మనసు అంగీకరించలేదు.

''ఏమిటోయ్! ఆహ్వానపత్రికను అంత తీవ్రంగా చూస్తున్నావు?'' అంటూ పలకరించాడు కెమిష్ట్రీ వెంకటరెడ్డి.

''ఏం లేదు, ఈ మురళీధర్...''

''అతగాడు మా బంధువే — వాళ్ళ నాన్న రామిరెడ్డి ఎమ్. ఎల్. ఏ. నాకు మేనమామ వరుస అవుతాడు. పిల్లవాడు చిన్నప్పటినుండు ఎంత జులాయి వెధవనుకున్నారు. ఎందుకూ పనికిరాడనుకున్నాం. కాని వాళ్ళ నాన్న పలుకుబడితో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ ఉద్యోగం సంపాదించాడు. అంటే ఇప్పుడు ఓ వెలుగు వెలుగుతున్నాడు.''

కడుపులో దేవినట్టయింది.

అయితే దీనికి బేరం పెట్టుంటాడు. డిగ్రీలో ఫస్ట్ క్లాసుకి పదివేలయితే, ఫస్ట్ క్లాస్ ఆఫీసర్ ఉద్యోగానికి లక్ష సమర్పించుకున్నాడు.

సొంత సొమ్మైతే కదా బాధ పడటా

వనితలకు మనవి
కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.

నికి వేజల నుండి రాబట్టిందే కద తర తరాల నుంచి వస్తున్నదే, కాకులను కొట్టి గద్దలకు వెయ్యటం.

ఆరోజే ఫంక్షన్. అనుకున్న దానికన్నా అరగంట ఆలశ్యంగా వచ్చాడు ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ మురళీధర్.

ప్రిన్సిపాల్, మిగిలిన కొద్దిమంది లెక్చరర్స్ నమస్కారాలతో లోపలికి తీసుకెళ్లారు. కాఫీ ఫలహారాలు అయిన తరువాత సభ ప్రారంభమైంది.

తప్పనిసరై ఒక మూలగా బెంచీ మీద కూర్చున్నాను.

సబ్ కలెక్టర్ ఎంత గొప్పవాడో, ఎంత సద్గుణ వంతుడో ప్రిన్సిపాల్ వివరించిన తరువాత కరతాళ ధ్వనుల మధ్య మైక్ అందుకున్నాడు మురళీధర్.

నేడు విద్యార్థులకు తగిన క్రమశిక్షణ లేదన్నాడు. ఎక్కడ చూసినా సమ్మెలు, ఆందోళనలు — చదువు మీద శ్రద్ధ తగ్గిందన్నాడు. [illegible] స్ట్రైకి వేరే ఉద్దేశ్యం వెనక్కి నెట్టి దొంగ దోవలు వెతుకుతున్నారు— తమ ధ్యేయం నెరవేర్చుకునేందుకు ఎంతటి నీచమైన మార్గాన్నైనా ఆచరిస్తున్నారు. ఉపాధ్యాయులంటే భయం, భక్తి నశించాయన్నాడు. పెద్దవారంటే గౌరవం పోయిందన్నాడు. దీనికి కారణం తల్లిదండ్రులది, ఉపాధ్యాయులదీ... ఇంకా ఏదో మాట్లాడుతున్నాడు.

ఇక ఆ సభలో ఉండటానికి నాకు సాధ్యపడలేదు. స్టాఫ్ రూమ్‌కి చేరుకునే సరికి మాష్టారు వ్రాసిన ఉత్తరం టేబిల్ మీద ఉంది.

అక్కడ కూడా ఓ రాజకీయ నాయకుడి సందర్భంలో ఎవరినో డిబార్ చేయించారని, తప్పుడు కేసు బనాయించి నిర్బంధంగా పదవీ విరమణ చేయించారట... అదీ సారాంశం.

"ఈ 'శిక్ష' వ్యవస్థలోంచి ఈ విధంగ బయట పడినందుకు నాకెంతో సంతోషంగా ఉంది నాను"— ఇదీ ఆయన ఉత్తరంలో చివరి మాట.

"హే భగవాన్! నన్ను కూడా త్వరలో ఇందులోంచి బయట పడేలా చూడు"— అనుకుంటూ ఇంటి ముఖం పట్టాను.

(లెక్చరర్‌గా నాకు కలిగిన ఒక అనుభవం ఆధారంగా.)

సామాన్యుని సణుగుడు

స్కూళ్ల సీజన్

వానలొచ్చాయి. వరదలొస్తున్నాయి!

రైతుల సంగతి మంత్రులు కెరుక, మంత్రుల సంగతి వాళ్ల తాబేదారు కెరుక— గాని పరీక్ష లైపోయాయి — రిజల్ట్సు వస్తున్నాయి! స్కూళ్లు తెరిచారు. తల్లిదండ్రులకు విజతెరపి లేని యిక్కట్లు వొచ్చాయి! సమస్యల జ్వాలా తోరణం గుండెల గడపలకి కట్టుకుని మొగుళ్లూ — పెళ్లాలూ కూడా పిల్లల కోసం — పిల్లల చదువుల కోసం — పొద్దుక్లాసు అంటే ఎల్. కె. జి. అరక్లాసు అంటే యు. కే. జీ.-ల నుంచి అన్నిరకాల క్లాసులకి "అమ్మా బాబూ" అంటూ, "బాబూ నాయనా" అంటూ— మామూళ్లను చెల్లిస్తూ — మహజర్లను — సిఫార్సులను సమర్పించుకుంటూ — పడిగాపులు పడుతున్నారు...

ఒంటి సారి ఎండలు మాడ్చి వదిలి పెట్టాయి —అందరికి నీరసం-నిస్త్రాణ లొచ్చేశాయి —అట్లా యే పనీ చెయ్యకుండా వో మూల పడుఅదామనుంటున్న దట!

"స్కూళ్ళ సీజన్ "శనుల" సీజన్ లాంటిది- అన్నాడో ఆసామీ- స్కూళ్ళ సీజనొ గోల, ఎన్నికల గోల— అన్నాడో మాజీ పక్షం దుడు— స్కూళ్ళ సీజన్ ప్రతి వాసుదేవుడూ వో గాడిదను వెతుక్కొని మొక్కాల్సిన సీజన్ అన్నాడో డ్రామా రైటరు. స్కూళ్లు తెరవగానే సరికి పుస్తకాల షాపుల వాళ్ళు కొండెక్కి కూర్చుంటారు- సీట్లకు గిరాకీ. పుస్తకాలకి గిరాకీ, స్కూలు డ్రెస్సుల కోసం బట్టల దుకాణాల దగ్గర పెళ్ళిళ్ల సీజన్ను మించిన సందడి, సంబరం.

ముందే యివన్నీ 'సమ్మర్'లోనే కొనుక్కోవచ్చుగా? అంటే యివన్నీ తెలుస్తాయి? పుస్తకాలని అవి పబ్లిష్ చేసి అమ్మేవాళ్ళ, అమ్ముకొనేవాళ్ళ లాభాలకోసం మహానుభావులు— గవర్నమెంట్ వారు ఏటేటా ఏవేవో మారుస్తారో? తెలీదే— ఏ స్కూలు కమిటీ వారు—ఏ రంగు చొక్కా, ఏ రంగు నిక్కర్లు, ఏ మార్కు బూట్లు, ఏయే దుకాణాల్లో కొనమంటారో ముందస్తుగా చెపుతారా? అమ్మో! "అమ్మా నాన్నలు" అట్లాంటి భావులిస్తే యింక స్కూళ్ళని, స్కూళ్ల హెచ్. యమ్‌లు. లనీ, కమిటీలని లక్ష్య పెడతారా?

వో యిల్లు కట్టుకోడానికి శ్రమ పడ వచ్చు. వో ఆడకూతుర్ని పెళ్లికి యిక్కట్లు ఎదుర్కొన్నా కాని వో పిల్లకాయ చదువు "కొనడానికి" యిన్ని పాట్లా? యింతచేసి విన్నిపాట్లు యింత రద్దీ సద్దా అక్షరాస్యుల శాతం మాత్రం 30 దగ్గరుంటూంది...

వీధి వీధికి "కా న్వెం ట్లు"లే సారీ! "కాన్వెంటులనే" ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళ టీచరులంతా అలా "కాన్వెంట్" అంటారు. "మాక్సీ" అంటే లేడీలంటే అలా అంటారు... స్కర్టింగులు మార్చేస్తారు —ఉద్యోగాలు మార్చేస్తారు —. కాని వాళ్ళ స్కూల్సు వాళ్ళకిచ్చే జీతం యిదూడా పిలికిలే ఐనా- వాళ్ల కమిటీ పిల్లల దగ్గర వసూలు చేసేది నెలసరి మూడు పాతికలని గొప్పలు చెప్పుకుంటూరు యీ టీచర్లు అన్నాడో గార్డియన్ కోపంగా.


హైస్కూళ్లల్లో టీచర్లకి యూనియన్ లుంటాయి, పాలిటిక్సు వుంటాయి. వాళ్ళ చేతుల్లో ఎమ్మెల్యేలుంటారు, మంత్రులుంటారు-కనుక అక్కడ టీచర్లను పట్టలేము. ఈ ప్రయివేటు స్కూళ్లల్లో పనిచేసే టీచర్లకు జీతాలందలేదని-చాలలేదని—శలవుల్లో, జీతాలు లేవు ప్రయివేట్లు లేవు అన్న దుఃఖం— దుఃఖం వల్ల కాంప్లెక్సులూ వస్తాయి. వాళ్ళతోను మాట్లాడలేము.

"మా అబ్బాయిని బళ్ళో పెట్టేందుకు— నాలుగొందలైంది" అంటుందో యిల్లాలు.

"పయం! మా అమ్మాయిని స్కూల్లో చేర్పించాం... ఐదొందలైంది ...అదేమిటీ పుస్తకాలు కొనలే—యింకా" అంటుంది మరో యిల్లాలు.

"తిండికి" అయ్యేఖర్చు కన్నా చదువులకి యిలా "నిర్బంధోచిత ప్రాథమిక విద్య" గల పవిత్ర భారతదేశంలో ఎక్కువ ఖర్చు పెట్టుకుంటున్న తల్లి దండ్రులారా! ఇంగ్లీష్‌మీడియమ్‌లో భోధన నిలిపించుట ఏట్లో తెలుసుకోనుడు అట్లు చేయుడు - లేదా లాటరీ టిక్కెట్ కొనుడు. హే గాడ్ బిలివ్ యూ !!

[★★★]



PRATIBHA/BB/794 TEL

"స్వర్ణోత్సవ సంవత్సరము 1930 - 1980"

ఉత్తరాలు

(5 వ పేజీ తరవాయి)

ఫాల్గుణి డైరీ

13—6—80 నాటి ఫాల్గుణి డైరీ ఎప్పటి కప్పుడు ఆసక్తిదాయకంగా, విజ్ఞానదాయకంగా ఉంటోంది.

వాసు, రవి [మధిర]

కథలు

30.5.80 తేదీ ఆంధ్రపత్రికలో ముమ్మిడి శ్యామలారాణిగారు వ్రాసిన గడ్డిపరకలు కథకాదు. ఇది నిజజీవితములో పెద్ద ఉద్యోగస్తుల ఇళ్లలో జరుగుచున్నదే. ఇది నగ్న సత్యం. గవర్నమెంటువారు ఆఫీసు ప్యూన్‌లను వారి సొంత బాబుగారు సొమ్ము లాగా, నిర్దయగా ఇళ్లలో ఆవుపేడచేత పిడకలు పెట్టించడము, ఆవుపాలు ప్యూన్ద్వారా అమ్మించడం, బట్టలు ఉతకడం, పిల్లలకు మల విసర్జన కూడా శుభ్రము చేయించడము, సొంత బంట్రోతు ల్లాగ చేయించడము నేను స్వంతబంధువుల ఇళ్లల్లో చూసాను.

వి. బంగార్రాజు [విజయనగరం)

సీరియల్

'అనుభూతి—అనుబంధం' సీరియల్ మొదటి లోనే మమ్మల్ని అమితంగా ఆకట్టుకొంది. గతంలో వీరి నవలలు, కథలు ఆంధ్ర పత్రికలో చదివి వారిని నా అభిమాన రచయితగా ఎంచుకున్నాను. పాటకుల నాడి, నాడి తెలుసుకుని వారి అభిప్రాయాలకు అను గుణంగా పత్రికను తీర్చిదిద్దగల సామర్థ్యం ఒక్క ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదక వర్గానికే ఉంది.

పి. వి. రామనాథరావు [మధిర]

కొత్త సీరియల్ అనుభూతి—అనుబంధం ప్రారంభమే బాగుంది. హైడిపాలగారి 'వల' యామినీ సరస్వతిగారి 'ఆకర్షణ వెనుక' సర్వజిత్‌గారి 'వెన్నెల' కథలు చాలా బాగున్నాయి. హైదరాబాద్ నోట్ బుక్‌లో 'ఉపశ్రుతి' బాగా నవ్వు వచ్చింది.

వల్లభనేని హనుమయ్య చౌదరి [వడాలి]

సీరియల్

13—6—80 వారం కథలన్నీ చాలా వెరైటీగా ఉన్నాయి. ఒక కథ చదవాలని మరో కథ చదవద్దనే ప్రసక్తినే తీసుకురాదు. ఈ వారం ప్రచురించిన మూడు కథలు చదివాను. అన్ని కథలకన్నా "వ్యవస్థకు పునాది" కథ మాత్రం నన్ను అమితంగా ఆకర్షించింది. ఈవారం నుండి ప్రారంభమైన "జీవితగమ్యం" కొత్త సీరియల్ మొదటి భాగమే మమ్మలని విశేషంగా ఆకర్షించింది. మరి మిగతా భాగాలుకూడా ఇంత కన్నా మరింత బాగుంటుందనే ఆశిస్తున్నా! ఈవారం సినిమా విశేషాలు చాలా బాగా తెల్పారు.

కందిగట్ల ప్రభాకర్ (జనగాము)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



చూసిరాత చదువు
పుస్తకాలు చూసి ఇక రాయటమెందుకని పుస్తకాల్లో ఆన్సర్లు చింపి కలిపి కట్టి ఇచ్చేస్తా!
రేపు పరీక్ష రాయటం పుస్తకాలు చూసేగా... ఇంకా దిగులెందుకే తల్లో!!?
ఆ పుస్తకాలు ఇంకా మార్కెట్లోకి రాలేదుగా! ఏం రాయాలా అని!!
ఇంక మనకి స్లిప్పులు చూసి పరీక్ష రాసే ఖర్మ లేదురా! హాయిగా పుస్తకాలు చూసే రాయొచ్చు!
పుస్తకాలు చూసి పరీక్షలు రాసే పద్ధతికి విద్యామంత్రి సమర్థన
పుస్తకాలు చూసి రాయటమేగా అన్నయ్యతో పాటూ నేనూ బి.ఏ. పరీక్ష రాసేస్తా నాన్నా!!
పుస్తకాలు చూసి రాసే పరీక్ష పద్ధతి పెట్టినా వాడు పేపరు పక్కవాడిది చూసి రాస్తాడేంట్రా?
అవును మరి! వాడొక్కనాడు కూడా పుస్తకాలు తెరిచి చూసిన పాపాన పోడు!
కుమారి రాగతి పండరి


ఆనందప్రదమైన రోజులు తిరిగి వచ్చేయి...
నలుగురూ కలిసి
ఆనందించే సమయము ఇదే !
Thums Up
థమ్సు అప్
కోలాయొక్క ఉల్లాసము
తాజాదనమునకు